స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ 93

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

101486

12 కోట్ల ఋణ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 7: వర్తమానార్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్ ఋణాన్ని 12 కోట్ల మేరకు పరిమితం స్వీకరించదలిచినట్లు నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలియజేశారు. ఆర్థిక మంత్రికి బదులుగా ఆయన జవాబిస్తూ యీ సంవత్సరంలో తిరిగి చెల్లించవలసిన ఋణం ఏదీ లేదన్నారు. ఆరోగ్యపు పన్ను విధింపు విషయం ఆలోచనలో ఉన్నట్లు వైద్యమంత్రి శ్రీ పి.వి.జి. రాజు తెలిపారు.

రాజులు, మహారాజులు అధికారానికి రావాలనే "పార్టీ" స్థాపన:

రాయపూర్, ఆగస్టు 7: ప్రస్తుతానికి బస్తర్ జిల్లాకు పరిమితం చేస్తూ తాను కొత్తపార్టీని స్థాపించదలిచినట్లు బస్తర్ మాజీ పాలకుడు శ్రీ ప్రవీణ భంజ్ దేవ్ నేడు తెలిపాడు. అవసరమైతే ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు కూడా తన పార్టీని ఆయన విస్తరింపజేస్తారట. భారతదేశంలో రాజులు, మహారాజులు తిరిగి అధికారంలోకి రావడమే తన పార్టీ లక్ష్యమని ఆయన ప్రకటించాడు. ఈ పార్టీ రాజ్యాంగానికి ఉల్లంఘన కాదట. కలకత్తా నుండి శ్రీ భంజ్ దేవ్ నేడిక్కడికి చేరారు.

సంపుటి: 14 సంచిక: 207 :: హైదరాబాద్, మంగళవారము 8 - 8 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

మూడో ప్రణాళిక పెట్టుబడి మరో 200 కోట్లకు హెచ్చింపు

కాకినాడలో రంగాచార్య వైద్యకళాశాల భవనాలకు తాత్కాలిక రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ 4వ తేదీన శంకుస్థాపన జరిపినప్పటి సభాచిత్రం.

స్వయంపోషకమైన ఆర్థిక వ్యవస్థా సాధన

దీర్ఘకాలిక అభివృద్ధి పథకంలో తొలిదశ

లోకసభకు సమర్పించబడిన మూడో ప్రణాళిక విశేషాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 7

భారతదేశ తృతీయ పంచవర్ష ప్రణాళిక యీనాళ లోకసభలో సమర్పించబడింది. జాతీయాదాయములో సాలుకు నూటికి 5 వంతులపైన పెరుగుదలను సాధించి అది నిలకడగా ఉండే విధముగా పెట్టుబడుల విధానాన్ని రూపొందించడము, ఆహార ధాన్యాల విషయములో స్వయం సమృద్ధి సాధన, పరిశ్రమలు, ఎగుమతుల అవసరాల మేరకు వ్యవసాయోత్పత్తులను పెంపొందించడము, ఉక్కు, రసాయనిక పరిశ్రమలు, ఇంధనము, విద్యుచ్ఛక్తి పరిశ్రమలవంటి ప్రాతిపదిక పరిశ్రమలను విస్తృతపరచి, యంత్రాల ఉత్పత్తిశక్తిని పెంపొందించడము, ఇకముందు పెంపొందే పరిశ్రమల అవసరాలను ముఖ్యముగా దేశీయ సాధన సంపత్తినుంచే 10 సంవత్సరాల కాలములో తీర్చడానికి అవకాశము కలుగించడము, ఉద్యోగ సదుపాయాలను చెప్పుకోదగినంతగా విస్తృతపరచడము, సమానావకాశాల కల్పనతో ఇలోధిక అభ్యుదయాన్ని క్రమముగా సాధించి, ఆదాయము, సంపదల అసమానతలను తగ్గించి, ఆర్థిక స్తోమతను పెంపొందించడము యీ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు.

ఈ లక్ష్యాలను సాధించాలంటే, ఆర్థిక వ్యవస్థకు చెందిన వివిధ రంగాలలోనూ, కొంత కనీసపు అభివృద్ధివచ్చే ఐదేండ్లలోనూ విధిగానైనా సాగాలి.

జనాభా పెరుగుదల, ప్రజల వాంఛలు, వచ్చే రెండు, మూడు ప్రణాళికల కాలాలలో స్వయంపోషకమైన పెరుగుదలను సాధించవలసిన అత్యవసరాల దృష్ట్యా, లక్ష్యాలను వచ్చే 5 ఏళ్ళలో సాధించడానికి సాయశక్తులా ప్రయత్నించాలి. ఇవిగాక యీ ప్రణాళికా కాలంలో చతుర్థ ప్రణాళిక తయారీ దృష్ట్యా కొన్ని చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతానికి అంచనావేసిన ఆర్థిక వనరులు మొత్తం రు. 7,500 కోట్లు. యిందు పెట్టుబడి రు. 6,800 కోట్లు; సిబ్బందికి ఖర్చు, సబ్సిడీలు మొదలైన వాటితో సహా వర్తమాన వ్యయం రు. 1,200 కోట్లు. వివరాలు ఇలా ఉన్నాయి:

వ్యవసాయం, సమాజ వికాస కార్యక్రమాలకు 1088 కోట్లు, పెద్ద తరహా, మధ్యతరహా ఇరిగేషన్‌కు 660 కోట్లు, విద్యుచ్ఛక్తికి 1,012 కోట్లు, గ్రామ పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు, వ్యవస్థీకృత పరిశ్రమలకు 284 కోట్లు, ఖనిజాలకు 1,520 కోట్లు, రవాణా, కమ్యూనికేషన్లకు 1,483 కోట్లు, సాంఘిక సంక్షేమం, ఇతరములకు 1,300 కోట్లు, పరిశీలనలకు 200 కోట్లు కేటాయించబడినవి.

రు. 10,400 కోట్ల పెట్టుబడికి విదేశీ మారకం ద్రవ్యం రు. 2,080 కోట్లని అంచనా. పబ్లిక్, ప్రయివేటు రంగాలలో పెట్టుబడి స్థాయి ద్వితీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలోని మొత్తమైన రు. 1,600 కోట్ల నుంచి తృతీయ ప్రణాళికాకాలం ఆఖరునకు రు.2,800 కోట్లకు పెరుగుతుందని ఆశించబడుతున్నది. ఈ కాలంలో పబ్లిక్ రంగం పెట్టుబడి రు. 800 కోట్ల నుంచి రు. 1,700 కోట్లకు పెరుగగలదు

తృతీయ ప్రణాళిక సాధించవలసిన లక్ష్యాల అంచనాలు యీ దిగువ స్థూలముగా ఇవ్వబడ్డాయి. ఈదిగువ అంచనాలు అక్కడ పేర్కొన్న యూనిట్లలో (బ్రాకెట్‌లో ఉంచబడ్డవి) 1960-61 కన్న 1965-66 నాటికి సాధించవలసిన అభివృద్ధి శాతాన్ని సూచిస్తున్నాయి:

ఆహార ధాన్యాల ఉత్పత్తి (మిలియను టన్నులు) 82, నేయ్యపు నీటి సౌకర్యాలు కల్పించబడిన ప్రాంతము నికరపు మొత్తము. (మిలియను ఎకరాలు) 29, ఉక్కుకడ్డీల ఉత్పత్తి (మిలియను టన్నులు) 168, యంత్రపు పనిముట్లు (కోట్ల రూపాయలు) 445, పెట్రోలియం ఉత్పత్తులు (మిలియను టన్నులు) 70, వస్త్రాలు:- మిల్లు తయారీ (మిలియను గజాలు) 18, చేనేత, మరమగ్గాల నేత, ఖద్దరు మిలియను గజాలు 49, ఖనిజాలు:- ఇనుము ఖనిజము (మిలియను టన్నులు 180, బొగ్గు (మిలియను టన్నులు) 76, ఎగుమతులు (కోట్ల రూపాయలు) 82, విద్యుచ్ఛక్తి:- ఉత్పత్తి యంత్రాల సామర్థ్యము (మిలియను కిలోవాట్లు) 128, పైప్‌లైన్లు:- చేరవేసిన సరుకు (మిలియను టన్నులు) 59, షిప్పింగ్: టన్నేజి (లక్షలు జి ఆర్ టి.) 21, సాధారణ విద్య:- పాఠశాలలలోని విద్యార్థులు (మిలియన్లలో) 47, వాడకం సాయిలు:- ఆహారం (రోజుకు తలసరి) (కిలోరీలు) 10, వస్త్రాలు (సాలుకు తలసరి వాడకము) 11

(తృతీయ ప్రణాళికలో వ్యవసాయ పారిశ్రామిక తదితర లక్ష్యాలు, తృతీయ ప్రణాళికా రచనలో తీసుకోబడిన జాగ్రత్తలు జరిగిన కృషి వివరించే వార్త నివేదికలు రెండు, 9 పేజీలలో యివ్వబడినవి-సం॥).

(వివరాలు పేజీ చూడుడు)

అదనపు పన్నులక్రింద 60 కోట్ల పెరుగుదల కూడా

ముసాయిదాకు తుదినివేదికకు మధ్యగల మార్పుల వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 7

తృతీయ ప్రణాళిక తుది నివేదికను నేడు లోకసభలో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు ప్రణాళిక మంత్రిఅగు శ్రీగుల్జారీలాల్ నందా ప్రవేశపెట్టారు. 13 నెలల క్రింద వెల్లడించబడిన ముసాయిదాకు దీనికి మధ్య కొద్దిపాటి మార్పులు జరపబడ్డాయి. ఆర్థికపు కేటాయింపుల రూపేణా ప్రభుత్వ రంగంలోని అంచనా 7250 కోట్లనుండి 7500 కోట్లకు పెంచబడగా, కార్యరూపేణా కార్యక్రమాల విలువ మాత్రం 8 వేల కోట్లకు పెరిగింది. ఇంతేకాక ప్రయివేటు, పబ్లిక్ రంగాల్లో మొత్తం పెట్టుబడి అంచనాకూడా రు. 10200 కోట్లనుండి 10400 కోట్లకు పెరిగింది.

ముసాయిదా ప్రకారం అదనపు పన్నుల అవకాశాలు 1650 కోట్లు ఉండగా యీ తుది నివేదికలో మరో 60 కోట్లకు పెరిగి మొత్తం 1710 కోట్లు అయ్యాయి.

అదనపు పన్నుల అవకాశాలు కాక ఆర్థిక వనరుల అంచనాలలో మార్పులు ఇవి:

వర్తమానాదాయాల బ్యాలెన్సు 350 కోట్లనుండి 5 వందల కోట్లు, రైల్వేల విరాళం 150 నుండి నూరు కోట్లు, ఇతర ప్రభుత్వ వ్యవస్థల ద్వారా మిగులు 440 నుండి 450 కోట్లు, ప్రజా ఋణాలు 850 నుండి 8 వందల కోట్లు, చిన్న మొత్తాల పొదుపు 550 నుండి 6 వందల కోట్లు, పి. ఎఫ్‌లు అభివృద్ధిపన్నులు వగైరా 510 నుండి 540 కోట్లు, విదేశీ సహాయం 22 వందల కోట్లు (మార్పులేదు) లోటుబడ్జెటు 550 కోట్లు (మార్పులేదు), ఎగుమతుల టార్గెట్ 8450 కోట్లనుండి 87 వందల కోట్లు.

ఆహారోత్పత్తి టార్గెట్ 100 మిలియన్ టన్నులుగాను, నూనె విత్తుల ఉత్పత్తి 9.8 మిలియిన్ టన్నులుగాను చెరకు ఉత్పత్తి 10 మిలియన్ టన్నులు, ప్రతి 7 మిలియన్ బేళ్ళుగాను నిర్ణయింపబడింది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 11.7 నుండి 12.7 మిలియన్ కిలోవాట్లకు విద్యుచ్ఛక్తి కల్పించే పట్టణాలు గ్రామాల సంఖ్య 34 వేల నుండి 48 వేలకు, రోడ్ల నిర్మాణం 20 వేలనుండి 25 వేల మైళ్ళకు పెంచబడ్డాయి.

150 కోట్ల ఖర్చుతో 2.5 మిలియన్ల మందికి ఉపాధికల్పించే అదనపు కార్యక్రమాలు యీతుది నివేదికలో చేర్చబడ్డాయి.

సంతాప ప్రకటన

లోకసభ నేడు సమావేశంకాగానే సర్దార్ బలదేవ్ సింగ్, భోలీసర్దార్, బిమల్ కుమార్ ఘోష్, విజయచంద్ర దాస్, పురుషోత్తమదాస్ ఠాకూర్ దాస్ (మాజీ కేంద్ర అసెంబ్లీ సభ్యుడు) ల మృతికి సంతాపం వెల్లడించబడింది.

కొత్తసభ్యులు, రాజీనామాలు

కొత్తగా ఎన్నికైన రమేష్ ప్రతాప్ సింగ్ (బిహార్), గణపత్ సహాయ్ (యు. పి.), ఆనంద త్రిపాఠీ (ఒరిస్సా) ప్రమాణాలు స్వీకరించారు. నిధాన్ చంద్ర లాస్కర్ కచార్ సమస్యపైన, టి. సంగన్న ఆంధ్రా శాసనసభకు ఎన్నికైనందున లోకసభ సభ్యత్వాలకు రాజీనామాలిచ్చినట్లు స్పీకర్ ప్రకటించారు

ప్రజాసోషలిస్టుపార్టీ ఎన్నికల సంరంభం

విజయవాడ, ఆగస్టు 7

వచ్చే జనరల్ ఎన్నికలలో 64 అసెంబ్లీ నియోజకవర్గాలకు, 12 పార్లమెంటుస్థానాలకు పార్టీ అభ్యర్థులను పోటీకినిలపాలని నిన్నయిక్కడ జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ నిర్ణయం తీసుకొన్నది రాష్ట్ర పార్టీఅధ్యక్షులు శ్రీ వి. జనార్దనరావు అధ్యక్షత ఇహించారు.

హంగేరియన్ డకోటా కూలి 24 గురి మృతి

వియన్నా, ఆగస్టు 7

హంగేరియన్ ఏర్ లైన్సుకు చెందిన ఒక డకోటా విమానం బుడాపెస్టు రాజధాని ఈస్టుపెస్టు భాగంలో నిన్న మధ్యాహ్నము కూలిన ఫలితముగా 24 గురు వ్యక్తులు మరణించారు.

బెల్‌గ్రేడుకు 30న ప్రధాని ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

బెల్‌గ్రేడ్‌లో జరిగే తటస్థదేశాల శిఖరాగ్ర సమావేశములో పాల్గొనుటకు భారతప్రధాని నెహ్రూ యీనెల 30 నఢిల్లీనుంచి బయలుదేరి వెళ్ళుతారు.

ఈ సమావేశం పూర్తిఅయినమీదట మాస్కోకు వెళ్లి సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌తోను, తదితర రష్యన్ నాయకులతోను సంప్రదింపులు జరుపుటకు అక్కడ మూడురోజులు మకాం చేస్తారు. పార్లమెంటు వర్షాకాలసమావేశాలు ముగిసేలోపల ప్రధాని యిక్కడికి రాకపోవడం జరగవచ్చు.

నిన్నయిక్కడజరిగిన కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ సమావేశములో ప్రధాని నెహ్రూయీవిషయాన్ని వెల్లడించారు

'ప్రాంతీయసంఘానికి పంపనక్కర లేదు'

జిల్లా బోర్డులు, పంచాయతుల బిల్లుపై స్పీకర్ రూలింగు

హైదరాబాద్, ఆగస్టు 7

ప్రతి రూపాయికి భూమి పన్ను, స్థానిక పన్ను 12 నయాపైసల నుండి 31 నయాపైసలకు పెంచనుద్దేశించిన జిల్లా బోర్డులు పంచాయతుల చట్టం సవరణ బిల్లు ఆర్థిక బిల్లు కాబట్టి తెలంగాణ ప్రాంతీయ సంఘానికి నివేదించనక్కరలేదని నేడు స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

ఇంతకు మునుపు ఆగస్టు 1న యీ బిల్లును ప్రాంతీయ సంఘానికి పంపాలా అక్కరలేదా అన్న విషయం గవర్నర్ సలహాకు పంపబడింది. గవర్నర్ బిల్లును ప్రాంతీయ సంఘానికి పంపనక్కర లేదని తెలివినట్లు నేడు స్పీకర్ అసెంబ్లీలో ప్రకటించారు. అధికారాదాయానికి ఉద్దేశించిన ఏ బిల్లు అయినా ఆర్థికబిల్లు అవుతుందనీ ఆ ఆదాయం పెంచాలివల్లగాని జరిమానా వల్లగాని లైసెన్సుఫీజువల్లగాని లభించేట్లయితే ఆ బిల్లు ఆర్థిక బిల్లు కాదనీ స్పీకర్ వివరించారు. బిల్లులో పేర్కొన్న సెస్సుఅన్న పదాన్నివదిలివేసి టాక్స్ లేదా ఫీజు అన్న పదాలు వాడాల్సిందిగా స్పీకర్ ప్రభుత్వానికి సూచించారు.

నేడు అసెంబ్లీలో మద్రాసు వ్యవసాయ కౌలుదారుల రక్షణ సవరణ బిల్లు, ఆంధ్రప్రదేశ్ వేతనాల చెల్లింపు ఆనర్హతల తొలగింపు సవరణ బిల్లు కూడా ఆమోదింపబడ్డాయి. అక్రమంగా స్థలాన్ని స్వాధీనం చేసుకొని ఉన్నవారిని తొలగింపజేసే బిల్లు (పబ్లిక్ ప్రేమిసెస్ బిల్లు) కొద్దిపాటి సవరణతో ఆమోదింపబడింది. దీన్ని మంత్రి శ్రీ అల్లూరి లేనందున మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రతిపాదించారు.

రాష్ట్రశాసనసభ యీవరకే ఆమోదించిన దాల్గు సవరణ బిల్లుల్ని రాష్ట్రశాసనమండలి ఈ రాత్రి ఆమోదించింది. అవి: జూట్పాంలో మురికివాడల అభివృద్ధికై భూమి సేకరణబిల్లు, వడ్డీ వ్యాపార చట్టాల విస్తరణ బిల్లు, వడ్డీ ఋణాల కేసులపై కోర్టుకు విస్తృతాధికారాలిచ్చే బిల్లు

ఒకరోజు పైగా రోదసిలో ఉన్న తొలి మానవుడు

తిరిగి భూమికి మేజర్ ఘెర్మన్‌టిటోవ్ సురక్షితాగమనం

మాస్కో, ఆగస్టు 7

రోదసిలోకి రష్యాపంపిన రెండవ అంతరిక్ష యాత్రికుడు మేజర్ ఘెర్మన్ టిటోవ్ (26) రెండవ వోస్టాక్‌లో 25 గంటల 18 నిమిషాలపాటు 17 సార్లు పైగా అంతరిక్ష పరిభ్రమణంచేసి సురక్షితంగా నిర్ణీత స్థలంలో భూమిమీదికి భారతకాలమానం ప్రకారం 12-48 లకు దిగినట్లు అధికార ప్రకటన వెల్వడింది.

అంతరిక్షంలో ఒకరోజు పైబడి గడిపిన తొలిమానవుడు ఘెర్మన్ టిటోవ్. ఆతడు తన పరిభ్రమణంలో మొత్తం 484960 మైళ్ళు అంతరిక్ష ప్రయాణం చేశాడు. తన అంతరిక్ష నౌకలోనే ఆతడు మూడుసార్లు భుజించాడు. 8 గంటలు నిద్రపోయాడు. ఆతని ఆరోగ్యం యథాతథంగానే ఉన్నదని ప్రకటనలో ఉంది.

ఈ ప్రయోగంద్వారా అంతరిక్షంలోకి మానవునిపంపి తద్వారా చంద్రమండలానికి చేర్చడానికి దారి కనుగొనబడగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు. ఈసారి యిద్దరు మానవులతో రష్యా రోదసీ ప్రయోగం చేయగలదట.

వివరాలు తెలియరాలేదుగాని, మేజర్ గగారిన్‌వలెనే టిటోవ్ కూడా పారాచ్యూట్ల సహాయంతోనే క్రిందికి దిగాడని తెలుస్తున్నది. మాస్కోకు 450 మైళ్ళ వాయవ్యంగా ఉన్న పాకటోవ్ ప్రాంతంలో టిటోవ్ దిగాడు.

ప్రపంచంలోని వాల్గవ అంతరిక్ష యాత్రికుడు (అమెరికన్‌లు యిద్దరు, ఒక రష్యన్ పూర్వం అంతరిక్షయాత్ర చేశారు) టిటో వివాహితుడే. పిల్లలు లేరు. ఆతడొక పాఠశాల ఉపాధ్యాయిని కుమారుడు. (సైబీరియాలోని అల్టాయి ప్రాంతం).

టిటోవ్‌ను ప్రశంసిస్తూయీరాత్రి రష్యా ప్రధాని కృశ్చేవ్ రేడియో టెలివిజన్ ప్రసంగం చేశాడు.

టిటోవ్ భూమికిదిగిన వెనువెంటనే కృశ్చేవ్ టెలిఫోన్‌ద్వారా మాట్లాడి అభినందించాడు. "ఇప్పుడే పెండ్లి విందునుండి తిరిగి వచ్చినట్లుంది నీగొంతు" అని కృశ్చేవ్ అనగా "విందు విషయం నిజమేగాని పెండ్లి విందు కాదు" అని టిటోవ్ జవాబిచ్చాడు.

ప్రస్తుతం కెనడా పర్యటనలో ఉన్న మొట్టమొదటి రష్యా రోదసీ యాత్రికుడు గగారిన్ వెంటనే మాస్కోకు బయలుదేరాడు. టిటోవ్‌కు రెడ్ స్క్వేర్‌లో బ్రహ్మాండమైన స్వాగతం ఏర్పాటు చేయబడుతున్నది.

రష్యా నెదుర్కొనుటకు గట్టి సైనిక చర్యలు

తీసికోవాలని 4 పశ్చిమ రాజ్యాల నిర్ణయం

ప్యారిస్, ఆగస్టు 7

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ విదేశీయాంగమంత్రులు బెర్లిన్ విషయంలో రష్యా నెదుర్కొనుటకు తీసికోవాల్సిన సైనిక, ఆర్థిక, రాజకీయ చర్యలనుగూర్చి పరిశీలించుటను నిన్న పూర్తిచేసినవి.

సైనికచర్యల విషయంలో యూరపులోని పశ్చిమ దేశాల సైన్యాలను పటుతరంచేయుటకు గట్టి చర్యలు తీసికోవాలని నిర్ణయించబడింది. అందుకు మొదటి చర్యగా నాటో రాజ్యాలకు యుద్ధమునకు కావలసిన శక్తిని ఒన గూర్చుట జరుగుతుంది. బెర్లిన్‌లో పశ్చిమ రాజ్యాల స్థాయికి రష్యా నుండి రాగల ఉపద్రవాల నెదుర్కొనేందుకవసరమగు ఆర్థిక చర్యలు కూడ పరిశీలించబడినవి కాని వివరాలు వెల్లడించబడలేదు. రాజకీయ విషయాలను పరిశీలించి బెర్లిన్ వివాదాన్ని పరిష్కరించుటకు ప్రాతఃపశ్చిమ దేశాల మధ్య సంప్రదింపులు జరుపుటకు గల అవకాశాలను యీ సమావేశములో పరిశీలించారు.

వరదల నిరోధానికై నదికొక్క పథకం

లోకసభలో కేంద్ర ఇరిగేషన్ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ప్రతినదికీ ఒక్కొక్క వరద నిరోధక పథకం చొప్పున ఇకపై వరద నిరోధక పథకాలు నిర్వహించాలాని రాగలదని కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం నేడు లోకసభలో వరదల పరిస్థితిపై నివేదిస్తూ ప్రకటించారు.

వివరాత్మక పరిశీలన అనంతరం తగు పథకాలు తయారు చేసి పంపాలిందిగా రాష్ట్రాలన్నిటినీ కోరినట్లు యన అన్నారు. రాష్ట్రాలు నిర్ణయించిన ప్రాధాన్య క్రమం ప్రకారం యీ పథకాలు చేపట్టబడగలవనీ వీటి నిర్వహణకు అంతర్ రాష్ట్ర నదీ లోయలను ఏర్పరచడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో సంప్రదిస్తున్నదనీ కేంద్ర మంత్రి వివరించారు.

పశ్చిమ సరిహద్దుల్లో రష్యా మోహరింపు

కృశ్చేవ్ హెచ్చరిక: సరిగా చర్చలకు సిద్ధపడండని పాశ్చాత్య రాజ్యాలకు పిలుపు

మాస్కో, ఆగస్టు 7

రష్యా ప్రభుత్వం తన రిజర్వు సేనల్ని రంగంలోకి పిలిపించడమే కాకుండా సైనిక దళాల్ని పాశ్చాత్య దేశాల సరిహద్దుల్లోకి నడపవలసి రాగలదని రష్యా ప్రధాని కృశ్చేవ్ యీ రాత్రి ఒక టెలికాస్ట్ ప్రసంగంలో హెచ్చరిక చేశాడు. అంతేకాక హృదయ పూర్వక చర్చలకు సిద్ధపడవలసిందిగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లకుఆయనవిజ్ఞప్తిచేశాడు

మనం హేతువాదంమీద ఆధారపడి చర్చించుకుందామని అణ్వస్త్ర శక్తియుక్తులాధారంగా ప్రవర్తించవద్దనికృశ్చేవ్ ఈప్రకటనలోఅన్నాడు. స్టుగ్నన్ టిటోను అభినందిస్తూ కృశ్చేవ్ చేసిన ప్రసంగంలో బెర్లిన్ సమస్యను ప్రస్తావిస్తూ పై హెచ్చరిక, విజ్ఞప్తిచేయబడ్డాయి. రష్యా సప్తవర్ష ప్రణాళిక విజయవంతమైనట్లాతడు పేర్కొన్నాడు. అనిర్ణీత ఉద్దేశాలు అవేశాలు సృష్టించకుండా మనం ఆటంకాల్ని తొలగించి వాతావరణం ఏర్పరచుదామని కృశ్చేవ్ అన్నాడు.

తటస్థదేశాల నుద్దేశిస్తూ కృశ్చేవ్ మీకు అంటీముట్టనట్లుడజాలరనీఅంతా కలిస్తేనే దురాక్రమణ నిరోధం జరిగి మూడోప్రపంచయుద్ధముకూడానిరోధింపబడుతుందనీ పేర్కొన్నాడు.

పాశ్చాత్యదేశాలు సోషలిస్టు దేశాలపై దురాక్రమణకు పూనుకునే సూచనలు కనిపిస్తున్నాయనీ రష్యా వేచియుండి పరిణామాల్ని ఆకళింపు చేసుకుంటుందనీ ఆతడన్నాడు.

ప్రమాద భరితమైన అంతర్జాతీయ పరిస్థితులు

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

అంతర్జాతీయ పరిస్థితులు ప్రమాదభరితంగా వున్నాయని ప్రధాని నెహ్రూ నిన్నటి కాంగ్రెసు పార్టీ సమావేశంలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ప్రపంచంలో శక్తిసంపన్నమైన అమెరికా సోవియట్ దేశాల అధినాయకులను ఒకటి, రెండు నెలలలోగా కలుసుకొని బెర్లిన్‌లో యేర్పడ్డ క్లిష్ట సమస్యను, తదితర వ్యవహారాలను గురించి తాను చర్చించగలనని ఆయన చెబుతూ త్వరలో యుద్ధం వచ్చే సూచనలు బాగా కనపడుతున్నప్పటికి అది తటస్థిస్తుందని తానాశించటం లేదన్న అభిప్రాయాన్ని ఆయనవ్యక్తం చేశారు.

ఈనెల ఆఖరువారంలో బెర్‌గ్రేడ్‌లో జరిగే తటస్థదేశాల శిఖరాగ్ర సమావేశానికి తాను వెళ్ళుతున్నట్లున్నూ తర్వాత మాస్కోకు కూడ వెళ్ళదలచినట్లు ప్రధానిపార్టీ సభ్యులకు తెలియచేశారు.

బెల్‌గ్రేడ్‌లో నాలుగయిదు రోజులు, మాస్కోలో మూడు నాలుగు రోజులు తాము గడువ నిశ్చయించినట్లున్నూ మాస్కోకు తాను పెట్టు ప్రయాణం ప్రయోజనకారి కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రపంచ పరిస్థితులపై జరిపే పరిశీలన భారతదేశపు ఉత్తర సరిహద్దులపై చైనా, పాకిస్తాన్‌లు జరిపిన దురాక్రమణలతో ప్రారంభము కాగలదని భావించ బడుచున్నది.

సాధారణ ప్రజల స్థితిగతుల బాగు చేయాలి

కాంగ్రెస్ వాదులకు కాంగ్రెస్ అధ్యక్షుని సలహా

బిలాస్‌పూర్, ఆగస్టు 7

వచ్చే పది సంవత్సరాలలో సాధారణ ప్రజల ఆర్థిక సాంఘిక స్థితిగతుల బాగుచేయనిచో కాంగ్రెస్ వాదులు భారత ప్రజలకు తమ మొహం చూపించే స్థితిలో ఉండబోరని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి మొన్న హెచ్చరించారు.

సాధారణ ప్రజలకు స్వాతంత్ర్యం అనగా వారి పరిస్థితులు బాగుపడటమని వారి స్థితిలో అభివృద్ధిని సాధించనిది దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యాన్ని తెచ్చిందని చెప్పుకోవడంలో గూడా అర్థముండబోదని వీరన్నారు. బిలాస్‌పూర్ డివిజన్ కాంగ్రెస్ వాదుల సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ వాదులు కీచులాడుకోరాదని కోరారు.

పశ్చిమ టిబెట్‌లో వ్యాపారం

ఆల్మోరా, ఆగస్టు 7

పశ్చిమ టిబెట్‌లో యీ వాణిజ్యకాలం సాఫీగానే గడుస్తున్నదని సరిహద్దు జిల్లా అగు పిథౌరాగర్ నుండి వెళ్ళిన టిబెటియా వ్యాపారస్తులు తెలుపుతున్నారు.

చైనీస్ అధికారులు ఈతడవ వాణిజ్య నిర్బంధాల సడలించినందున పశ్చిమ టిబెట్‌లోని అన్ని వాణిజ్య కేంద్రాలలో ముడి ఉన్ని బాగానే లభ్యమవుతున్నదట.

చైనాకు అణ్వాయుధాలు

రష్యా తోడ్పడటంలేదని హామీ

న్యూయార్క్, ఆగస్టు 7

జెనీవాలో జరుగుతున్న అణ్వాయుధ నిషేధ సంప్రదింపులలో పాల్గొంటున్న యు. ఎస్. ప్రధాన ప్రతినిధి ఆర్థర్ డీన్ ఒక టెలివిజన్ గోష్ఠిలో పాల్గొంటూ అణ్వాయుధాల పొందడంలో సోవియట్ యూనియన్ చైనాకు తోడ్పడటంలేదని తమకు సోవియటు ప్రతినిధులు స్పష్టం చేశారని తెలిపారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మద్రాస్ – ఆంధ్రలపర్యటించి నిన్నఢిల్లీకి చేరుకున్నారు.

కావలెను

వేతనపద్ధతిన గాని కమిషన్ పద్ధతిన గాని సేల్స్ మెన్, సేల్స్‌గరల్స్ కావలెను.

సంప్రదించండి:

బాంబే పేపర్ బ్యాగ్ కంపెనీ

కమాల్ ఖాన్ దేవిడి, బేగంబజార్, హైదరాబాద్- (ఆం. ప్ర)

[A. A.]

నేను డాక్టర్ లుఖ్మాన్

గారి నేత్ర పరీక్షవల్ల తృప్తి జెందితిని

రెడ్డి సోదరులకు ఒక సందేశము.

ఆంధ్రప్రభుత్వ ఇన్స్యూరెన్స్ డిపార్టుమెంట్ కార్యదర్శి శ్రీ పి. సుదర్శన్ రెడ్డి నెం.11 జూబ్లీహిల్స్ హైదరాబాద్ వ్రాయుచున్నారు. నేను 1961 జూన్ ఒకటవ తేది డాక్టర్ లుఖ్మాన్ గారిచే నా నేత్ర పరీక్ష చేయించితిని. వారి సూచన ప్రకారము వారి బోరూం "జనతా ఆప్టిక్స్" నిజాంపాహిరోడ్ హైదరాబాద్ నుండి ఒక కంటి జోడు చేయించి తప్పకుండ వాడుచున్నాను. ఇప్పుడు నేను ధ్రువీకరించునదేమన డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్‌గారి నేత్రపరీక్షవల్ల నమ్మకము కలిగి అద్దములు వాడుటవల్ల హాయిచేకూరినది. డాక్టర్ లుఖ్మాన్‌గారి రిఫ్రాక్షన్ టెస్టు (నేత్రపరీక్షచేయు చీకటిగది) చాల అధునాతనమై వారి గొప్పతనమును చాటుచున్నది. ఏలాటి సందేహములేదు. ఎవరైన తమకు అనువైన అద్దములు కావలసిన, కంటిపరీక్ష చేయించుకొనదలచిన చాల లాభపడగలరు. డాక్టర్ లుఖ్మాన్‌గారికి నా శుభాకాంక్షలు.

సం॥

తేది 4-6-61

మీరు కూడ మీ నేత్ర పరీక్ష మరియు కంటి అద్దములను రాష్ట్రీయ ప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణులచే చేయించుకొని లాభపడండి.

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

8 ఆగస్టు 1961

మంగళ వారము

హైద్రాబాదు నగర వీధులలో

శాసనసభలో నొక సభ్యుడడిగిన ప్రశ్నకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు సమాధానము చెప్పుచు, యీ సంవత్సరము మే నెల మొదటి వారము నుండి జూన్ నెల మూడవ వారాంతము వరకు హైదరాబాదు నగర వీధులలో మొత్తము ఆరునూర్ల యెనుబది రెండు పశువులను పట్టుకొని, మూడు నూర్ల మందిమీద అభియోగాలను వేసినట్లు తెలిపినారు. నగర వీధులలో తిరుగు నప్పుడు పశువులు విచ్చలవిడిగా సంచరించు దృశ్యాలు మనకు కనుపించుచున్నవి. రాకపోకలు హెచ్చుగానున్న ప్రాంతాలలో యీ పశువులవలన కలుగు అవరోధము చాల మందికి అనుభవములోనికి వచ్చిన సత్యమే. ఈ పశువుల యజమానులు యెవ్వరో, వానిని యీ విధముగా యెందుకు నగర వీధులలో వదలి పెట్టుదురో తెలియదు. అనేక సందర్భాలలో వివిధ వాహనాలతో యీ పశువులు ఢీకొనుటవలన ప్రమాదాలు కలుగు పరిస్థితి గూడ సంభవించుచున్నది. కావున యీ విషయమై తగుకట్టుదిట్టాలను గావించవలసియుండును.

నగర వీధులనుగూర్చి తలచుకొనినప్పుడు తత్క్షణమే మనకు జ్ఞప్తికి వచ్చు సమస్యలు యెన్నియో గోచరించుచున్నవి. ముఖ్యముగా యీ మధ్యన అతిశయించుచున్న ప్రమాదాలసంఖ్య ఆందోళన కలిగించుచున్నది. మోటార్లను, రిక్షాలను, సైకిళ్ళను, బాధ్యతారహితముగా నడుపుటవలన కలుగు ప్రమాదాలను నివారించవలసియుండును. కొన్ని రోజుల క్రిందనే శాసనసభ భవనము ముందర ఒక ప్రమాదము జరిగి ఒక వ్యక్తి మరణించుట సంభవించినది. మరి రెండు రోజుల తరువాత సుల్తాన్ బజారు ప్రాంతములో కాబోలు యిటువంటిదే యింకొక సంఘటన జరిగినది. ఈ విధముగా యెన్నియో చోట్లలో రిక్షాలు, సైకిళ్ళు, మోటర్లు బాధ్యతారహితముగా నడుపుటవలన ప్రమాదములు సంభవించుచున్నవి. వీని నిరోధమునకై తగు చర్యలను తీసికొనవలసియుండును. ఏమియు తెలియని పిల్లలు వీధులలో తిరుగాడుచుందురు. ఇటువంటి పిల్లలకు వాహనాలను విశృంఖలముగా నడుపుటవలన కలుగగల ప్రమాదాలను గుర్తించవలసియుండును. అందుచేత రాకపోకల నియంత్రణనుగూర్చి తగు యేర్పాటులను చేయవలసియుండును. సాయంకాలము సుల్తానుబజారు ప్రాంతానికి వెళ్ళినచో యేవిధముగా జనులు విరుగబడి తిరుగుచుందురో వెల్లడి కాగలదు. పాఠశాలలకు వెళ్ళుమార్గాలలోను, సినిమా పరిసరాలలోను, జనులు అత్యధికముగా సంచరించు విపణి వీధులలోను రాకపోకల కట్టుబాటులను చక్కగా చేయవలసియుండును. నగర పోలీసుశాఖ యీ విషయమై యితోధికమైన శ్రద్ధవహించవలసి యుండును.

కొంతకాలము నుండి నగర వీధులలో అకస్మాత్తుగా చీకటి ఆవరించుట జరుగుచున్నది. హఠాత్తుగా విద్యుద్దీపాలు ఆగిపోవుటవలన కలుగు యిబ్బందులను చక్కగా ఊహించుకొనవచ్చును. విద్యుచ్ఛక్తి ఆగిపోవు సంఘటనలు యెక్కువగా జరుగుచున్నవి. అందుచేత నగరములోని విద్యుచ్ఛక్తి సరఫరా యేర్పాటులను మరింత సమర్థవంతము గావించవలసిన ఆవశ్యకత కలదు. టెలిఫోన్ వ్యవస్థలో జరుగుచున్న అవకతవకలను గూడ యీ సందర్భమున గమనించవలసి యుండును. హఠాత్తుగా టెలిఫోన్ చలనము స్తంభించుట, తప్పుడు నంబర్లు యెక్కువగా దొరలుట మొదలైన తోటులను నివారించవలసి యుండును. టెలిఫోన్ ఆవశ్యకత హెచ్చుగా కలిగిన సందర్భముననే, టెలిఫోన్ యంత్రము అక్కరకు రాకపోయినచో, అందువలన ఉత్పన్నమగు చికాకును, ఇబ్బందిని బాగుగా ఊహించుకొనవచ్చును.

కొన్ని నెలల నుండి నగర పరిశుభ్రతను గూర్చి హెచ్చు శ్రద్ధతీసికొనుట జరుగుచున్నది. ఇందుకు తత్సంబంధమైన అధికారులను అభినందించవలసి యున్నది. ఈ సందర్భమున గమనించవలసిన సంగతి మరియొకటి కలదు. నగర వీధులలో కుష్ఠురోగులు, వికలాంగులు వివిధ రోగగ్రస్తులు యెక్కువగా తిరుగుచుందురు. ఇటువంటి వారు నగర వీధులలో సంచరించుటవలన ప్రజల ఆరోగ్యముపైన హానికర ప్రభావము పడగలదు. అందుచేత యీ విషయమై తగుశ్రద్ధను దీసికొని, కుష్ఠురోగాదులచేత బాధపడువారిని, వికలాంగులను, ప్రత్యేక స్థలాలలో చేర్పించుటకు ప్రయత్నము తత్క్షణమే జరుగవలసియుండును. హోటళ్ళు, పండ్ల మార్కెటులు మొదలైన ప్రదేశాలలో కుళ్ళిన వస్తువులను పారవేసి పరిసరాలను దుర్గంధపూరితము గావించు పనులను నిరోధించవలసియుండును. ఈ విధమైన నగర వీధుల సమస్యలను పరిష్కరించుటలో ఆలస్యము జరుగరాదు.

.....

పంజాబీసూబాసాధనకు ప్రత్యక్ష చర్య

ప్రస్తుతమేదీ వుద్దేశించ బడలేదట

అమృత్‌సర్, ఆగస్టు 7

పంజాబీ రాష్ట్రసాధనకు అకాలీదళము ప్రస్తుతమెట్టి ప్రత్యక్షచర్యనూ తలపెట్టుట లేదని, రాష్ట్రంలోనికిక్కులంతా ప్రశాంతంగా యుండాలని యీ వరకే ఆదేశాలంపబడినాయని నిన్నఇచటజరిగిన అఖిలభారతపంజాబీ రాష్ట్ర సమావేశంలో ఆమోదింపబడినతీర్మానంలో ప్రకటించబడింది.

పంజాబీ సూబాఉద్యమానికి సంబంధించిన వార్తలను ప్రచురించరాదని రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలపట్ల యీ సమావేశంనిరసన తెలిపింది.

తృతీయప్రణాళికలో వ్యవసాయ కార్యక్రమాలకు కేటాయింపు

ద్వితీయ ప్రణాళిక కన్నా దాదాపు రెట్టింపు

ప్రణాళిక ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 7

వ్యవసాయ కార్యక్రమాలకు రెండవ ప్రణాళికలో రు. 667 కోట్లు కేటాయించగా, మూడవ ప్రణాళికలో రు. 1281 కోట్లు కేటాయించబడింది.

ఎకరా ఉత్పత్తిని బాగా పెంచితేనే తప్ప ఈ లక్ష్యాలను అందుకోవడము సాధ్యము కాదు. ద్వితీయ ప్రణాళిక సగటుకంటే బియ్యము విషయములో సుమారు 27.5 శాతము, గోధుమ విషయములో సుమారు 20 శాతము, నూనెవిత్తులు, సుమారు 11 శాతము పత్తి-సుమారు 14 శాతము, జనుము-సుమారు 16 శాతము, చెరుకు-రమారమి 18 శాతము ఉత్పత్తిని పెంచవలసి ఉంటుంది. ఈ ఉత్పత్తుల పెరుగుదల ముఖ్యముగా ఇరిగేషను సౌకర్యాలుండి వర్షాలు నమ్మకముగా పడే ప్రాంతాలలోనే సాధించడానికి వీలు అవుతుంది. అయితే ఇతర ప్రాంతాలలో కూడా భూసార సంరక్షణ, మెట్టసాగు ద్వారా సగటు ఉత్పత్తిని కొంత పెంచడానికి వీలుండక పోదు

తృతీయ ప్రణాళిక క్రింద వ్యవసాయోత్పత్తి కార్యక్రమాన్ని రూపొందించడములో, ఆర్థికాదివనరుల అభావం వల్ల వ్యవసాయోత్పత్తి కృషికి ఎలాంటి ఆటంకమూ కలగనివ్వరాదన్న విషయాన్ని ముఖ్యంగా దృష్టిలో పెట్టుకోవడము జరిగింది. అందువల్ల తగు పరిమాణములో డబ్బు కేటాయించడమే కాక, ప్రణాళిక సాగినకొద్దీ లక్ష్యసాధనకు అదనపు వనరులను అవసరమైనంత మేరకు సమకూర్చడము జరుగుతుందని హామీ ఇవ్వడము అయింది. ఎరువులు భారీయెత్తున సరఫరా చేయుట, రాష్ట్రాలలో వ్యవసాయ పరిపాలనా వ్యవస్థను బలపరచుటము ముఖ్యము గా వ్యవసాయం, సహకారము, సమాజ వికాసము, ఇరిగేషను మొదలయిన వాటికి సంబంధించిన వివిధ సంస్థల మధ్య సన్నిహిత సమన్వయాన్ని సాధించడానికి కృషి చేయుట కోఆపరేటివ్ సంస్థలద్వారా పరపతి సరఫరా సౌకర్యాలు విస్తరించబడుట ఉత్పత్తి, మార్కెటింగులలో పరపతిని ముడిపెట్టడానికి ప్రయత్నించుట తీవ్ర వ్యవసాయాభివృద్ధికి గ్రామీణ సమాజాన్ని సమాయత్తము చేయుట, ప్రభుత్వము తరఫున పనిచేసే అన్ని సంస్థల కృషి ఏకోన్ముఖముగా త్వరితగతిసిసాగేటట్టు చూచుటఅవసరమైన సప్లయిలు, సర్వీసులు, సాంకేతిక సహాయము సకాలంలో గరిష్ఠ ప్రయోజనము కలిగేటట్టు అవసరమైన చోట అందేటట్టు చూచుట సమాజాభివృద్ధి సంస్థ, బ్లాకు, గ్రామస్థాయిలో విస్తరణ కార్యకర్తలూ నిర్వర్తించవలసిన ప్రధాన కర్తవ్యాలు.

అంటే గ్రామములోని కుటుంబాలన్నీ, ముఖ్యముగా వ్యవసాయము చేసుకుంటున్న కుటుంబాలు, గ్రామ సహకార సంఘము, పంచాయతీ ద్వారా వ్యవసాయ కృషిలో నిమగ్నము కావలసి ఉంటుంది. గ్రామీణ ఉత్పత్తి ప్రణాళికల ద్వారా అధికతరోత్పత్తిని సాధించడానికి వాటికి అవకాశము కల్పించాలి.

పశుపోషణ, పాడి, మత్స్య పరిశ్రమలు

తృతీయ ప్రణాళిక అంతమునాటికి దేశములో 8.00 పశువుచికిత్సాలయాలు డిస్పెన్సరీలు ఏర్పాటు అవుతాయి. 1963-64 నాటికి దేశములో ఉన్న గొడ్డుగోదకు అంతకూ పారుడు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరుగుతుంది.

1 లక్షకు పైబడిన జనాభాగల నగరాలలోను, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక పట్టణాలలోను 55 కొత్త పాల సరఫరా పథకాలను అమలు జరపడము అవుతుంది. గ్రామ ప్రాంతాలలోని పాడిని వినియోగములోకి తేవడానికి, 8 వెన్న ఫ్యాక్టరీలు, 4 పాలపొడి ఫ్యాక్టరీలు, 2 జున్ను ఫ్యాక్టరీలు నెలకొల్పుతారు. తృతీయ ప్రణాళికలో పాడి పరిశ్రమాభివృద్ధికి సుమారు రు. 86 కోట్లు కేటాయించారు.

మత్స్య పరిశ్రమ సహకార సంఘాలను ఏర్పాటుచేసి, నిర్వహించడము మత్స్య పరిశ్రమాభివృద్ధి కృషిలో ముఖ్యభాగము. ప్రస్తుతము దేశంలో సుమారు 2100 మత్స్యపరిశ్రమ సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలోని మొత్తము సభ్యుల సంఖ్య సుమారు 22,000. మత్స్యపరిశ్రమ సహకార సంఘాలు, అన్నీ జయప్రదముగా పని చేయడము లేదు. వాటిలో 800 మాత్రము సంతృప్తికరంగా పనిచేస్తున్నాయి. ప్రస్తుతము ఉన్న ఈ సహకార సంఘాలను పునరుజ్జీవితము చేసి అభివృద్ధి పరచడము, మార్కెటింగు, ప్రాసెసింగు కోఆపరేటివ్‌లతో వాటికి అనుబంధము కల్పించడము, తృతీయ ప్రణాళికలో నిర్వర్తించవలసిన ఒక ముఖ్యకర్తవ్యము.

సమాజ వికాసం

సమాజ వికాస కార్యక్రమము ఇప్పుడు సుమారు 37,000 గ్రామాలతో కూడిన 8,100 పైచిలుకు అభివృద్ధి బ్లాకులకు విస్తరింపజేయబడింది. వీటిలో సుమారు 880 బ్లాకులు ఏర్పాటయి 5 ఏళ్ళకు పైగా అయింది. 1961 అక్టోబరు నాటికి ఈ కార్యక్రమము దేశములోని యావత్తు జానపద ప్రాంతానికి విస్తరిస్తుంది. యింతవరకు 10 యేండ్లలో సమాజ వికాసముపై పెట్టిన ఖర్చు, సుమారు రు. 285 కోట్లు. తృతీయ ప్రణాళికలో పంచాయతీల కోసము ప్రత్యేకించిన రు. 28 కోట్లుకాక ఇందు నిమిత్తము రు.294 కోట్లు వెచ్చించడము జరుగుతుంది.

జిల్లా బ్లాకు స్థాయిలో ప్రజాస్వామిక సంస్థలను ప్రవేశపెట్టే ఉద్దేశ్యముతో, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మద్రాసు, మైసూరు, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్‌లలో పంచాయతీ రాజ్య చట్టాలు చేయబడ్డాయి. మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో రాష్ట్ర శాసనసభలు ఇలాంటి చట్టాలను ఆమోదించాయి. బీహారులో పంచాయతీ రాజ్యచట్టాన్ని ప్రవేశపెట్టే విషయము పరిశీలనలో ఉంది. మిగతా వాటిలో కూడ ప్రవేశపెట్టే ప్రయత్నాలున్నాయి.

నీటి పారుదలకు 661 కోట్లు

తృతీయ ప్రణాళికలో రు. 661 కోట్ల ఖర్చుతో ఇరిగేషను, వరద నివారణ కార్యక్రమాలు కొనసాగించడానికి సంకల్పించారు. అయితే ద్వితీయ ప్రణాళికలోని కొరదలా ఇరిగేషను ప్రాజెక్టులకయ్యే 486 కోట్లు ఖర్చు ఇందులో చేరి ఉంది. కొత్త ఇరిగేషను ప్రాజెక్టులకు రు. 164 కోట్లు కేటాయించారు. వరద నివారణ, మురుగు పారుదల పథకాలు, భూములు జలమయం కాకుండానూ, సముద్రపు తాకిడికి భూమి కోసుకుపోకుండానూ కాపాడడానికి పథకాలు-వీటిక్రింద రు. 61 కోట్లు ప్రత్యేకించారు. తృతీయ ప్రణాళిక క్రింద ప్రారంభము అయ్యే కొత్త ప్రాజెక్టులలో సుమారు 95 కొత్త మధ్యతరగతి ఇరిగేషను పథకాలు ఉన్నాయి.

ద్వితీయ ప్రణాళిక కొరదలా పథకాలను లోటెలు త్రవ్వడముతో సహా సొంతముగా పూర్తిచేయడము. మురుగు పారుదల పథకాలు, భూములు జలమయము కాకుండా కాపాడే పథకాలు. మధ్యతరహా ఇరిగేషను ప్రాజెక్టులకు తృతీయ ప్రణాళికలో ప్రాధాన్యము ఇవ్వబడింది.

వరద నివారణ, మురుగుపారుదల, భూములు జలమయము కాకుండా కాపాడడము వీటి అన్నిటికీ ఇరిగేషనుతో దగ్గర సంబంధము ఉంది. కనుక ప్రణాళికను రూపొందించునపుడు వీటిని దృష్టిలో పెట్టుకోవలెను.

ప్రస్తుతం ఇంచుమించు అన్ని రాష్ట్రాలలోను ఇరిగేషను వ్యవస్థ నష్టదాయకంగానేయుంది. ఇరిగేషను పథకాలమీద ఆర్థికంగా తగినంత ప్రతిఫలం లభించేట్టు చూడడానికి కొన్ని ప్రత్యేక చర్యలు తీసికోబడును. రైతాంగం ఇరిగేషనువనరులను త్వరితముగా వినియోగించుకొనేటట్టు చేయడం, నీటి తీరువాలను సవరించడం, నీటిసెస్సును నిర్బంధంగా విధించడం, అభివృద్ధి పన్నును శాసనం చేసి వసూలుచేయడం, ఇరిగేషను సప్లయిలు వినియోగంలో పొదుపు, మామూలుగా నీటితీరువాలు నిర్వహణ వ్యయం, యీ చర్యల్లో ముఖ్యమయినవి.

నదీబోర్డులు:

నీటివనరులను సమన్వితముగా లాభకరముగా వినియోగంలోకి తేవాలంటే, నదులయొక్క ముఖ్యముగా పెద్దనదులయొక్క పరిసర ప్రాంతాల అభివృద్ధికోసం అంతరాష్ట్రీయ సహకారపు ఏర్పాట్లుచేయవలసిఉంటుంది. నీటి వనరులవినియోగానికి దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించేటప్పుడు,పరిశ్రమలకూ, అభివృద్ధి చెందుతున్న పట్టణప్రజకూ నీటిసరఫరా సౌకర్యాలను ఏర్పాటుచేయడం అన్న పెద్దసమస్య కూడా పరిష్కరించవలసి ఉంటుంది. ముఖ్యమయిన నదులకు నదీబోర్డులను ఏర్పాటుచేసినట్లయితే, అరగాణి ప్రాంతంలో భూసార సంరక్షణ మొదలయిన సమస్త అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమన్వితంగా పని చేయడానికి వీలుఅవుతుంది.

ప్రజాసహకారం:

వరదకంట్రోలు, మురుగు పారుదల, భూములుజలమయంకాకుండాను సముద్రపుతాకిడికిభూమికోసుకుపోకుండానునివారించే పథకాలవల్లఇరిగేషన్ కార్యక్రమాలలో కొన్ని భాగాలవల్ల లాభంపొందే వ్యక్తులు శ్రమదానము చేసిగాని ధనం చేసిగాని లేక రెండూ ఇచ్చిగాని ఈ పథకాలకు తోడ్పడేట్టు ఒప్పించాలి. ఈ కార్యక్రమాలను, ఎన్నుకోబడిన స్థానిక సంస్థల సన్నిహిత సహకారంతో సాగించాలి. వీలయినంత మేరకు కార్మిక సహకార సంఘాలను స్వచ్ఛంద సంస్థలను వినియోగించుకోవాలి.

విద్యుత్తు

ద్వితీయ ప్రణాళికలో ఏడాదికిసగటున 0.45 మిలియను కిలోవాట్ల అదనపు విద్యుత్తుఉత్పత్తి సామర్థ్యం ఏర్పాటుచేస్తే, తృతీయ ప్రణాళికలో ఏడాదికి సగటున 1.40 మిలియన్ కిలోవాట్ల అదనపు ఉత్పత్తి సామర్థ్యము ఏర్పాటు చేస్తారు. తృతీయ ప్రణాళిక అంతం నాటికి ఉత్పత్తి పారంభించిన, లేదా నిర్మాణ దశలోను పరీక్షదశలోనుండే విద్యుత్కర్మాగారాల ఉత్పత్తి సామర్థ్యం మొత్తం 13.40 మిలియను కిలోవాట్లు ఉంటుంది. ఇందులో 12.69 మిలియను కిలోవాట్ల ఉత్పత్తి సామర్థ్యంకల విద్యుత్కేంద్రాలు వ్యాపారరీత్యా అప్పటికి పనిచేస్తూ ఉంటాయి. తలసరివిద్యుదుత్పత్తి 1951లో 18 కిలోవాట్ గంటల నుండి 1966లో సుమారు 95 కిలోవాట్ గంటలకు పెరుగుతుంది.

800 మేగావాట్ల ఉత్పత్తిసామర్థ్యంకల ఒక అణు విద్యుత్కేంద్రాన్ని బొంబాయి సమీపంలో తారాపూర్ వద్ద నెలకొల్పాలని సంకల్పించారు.

తృతీయప్రణాళికలో విద్యుదుత్పత్తి కార్యక్రమాలకుఅంచనావేసిన మొత్తం ఖర్చు రూ. 1089 కోట్లు. ఇందులో గ్రామీణ వైద్యుతీకరణకు రూ. 105 కోట్లు కేటాయించారు. 1961– 1966 మార్చి మధ్యకాలంలో మరో 20,000 పట్టణాలకు గ్రామాలకు విద్యుత్తును సరఫరా చేస్తారు.

పరిశ్రమలు

వనరులు కొరతగా ఉన్న ఈతరుణములో, దేశంలో యిదివరకే ఏర్పాటయిఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని వీలయినంత పూర్తిగా వినియోగించుకోవడం ప్రథమావసరం, ఉన్న కర్మాగారాలను అభివృద్ధి పరచడముగాని, కొత్తవాటిని ఏర్పాటు చేయడం గాని ప్రాధాన్యకార్యక్రమంలో ద్వితీయగణ్యమయినవే. పోతే, కొత్త కర్మాగారాలను నెలకొల్పే ముందు ఉన్నవాటిని అభివృద్ధి పరచడం ఎక్కువ అవసరం. ఇలాచేస్తే డబ్బు ఆదా అవడమే కాక, ఉత్పత్తి త్వరితంగా పెరుగుతుంది. ఎగుమతులను పెంచి లేదా దిగుమతులను తగ్గించి విదేశీద్రవ్యాన్ని ఆర్జించడానికి లేదా పొదుపు చేయడానికి తోడ్పడే ప్రాజెక్టులకుప్రాముఖ్యం ఇవ్వవలసి ఉంటుంది. దిగుమతి చేసిన ముడిసరుకుపై ఆధారపడే పరిశ్రమలను ఎక్కువగా విస్తరించ నివ్వడము సాధ్యపడదు. ఎగుమతిచేయడానికిఅవకాశంఉన్న వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమల అభివృద్ధి విషయంలో ప్రత్యేకశ్రద్ధ చూపవలసిఉంది.

విదేశీద్రవ్యపు కొరతవలన 1957-58 లో వాయిదా వేయబడిన లేదా నిర్మాణంలోఉండి యింకా పూర్తికాని ద్వితీయ ప్రణాళికా పథకాలకు; భారీ ఇంజనీరింగ్ యంత్ర నిర్మాణ పరిశ్రమల ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉత్తమ వైవిధ్యాన్ని పెంచడం, కాస్టింగులు, ఫోర్జింగులు, మిశ్రమ, పరికరపుఉక్కు ప్రత్యేకరకం ఉక్కు, ఇనుము, ఉక్కు ఇనుము మిశ్రమాలు ఉత్పత్తి పెంపు పెరుగుదల, రసాయనిక ఎరువులు, పెటోలియంపదార్థాల ఉత్పత్తి పెంపుదలకు; అల్యూమినియం ఖనిజ తైలాలు, డిసాల్వింగ్ పల్ప్, పెట్రోకెమికల్ పదార్థాలతోసహా మధ్యమ ఉత్పత్తులు, ప్రాతిపదిక రసాయనాలవంటి సరుకులు, ప్రధాన ప్రాతిపదిక ముడిసరుకుల ఉత్పత్తి పెంపుదలకు; అత్యవసరమయిన మందులు, కాగితం, బట్ట, పంచదార, శాకతైలాలు, గృహనిర్మాణ సామగ్రివంటి ముఖ్య అవసరాలను తీర్చడానికి వీలుగా స్వదేశీ పరిశ్రమలలో ఉత్పత్తిని పెంచటానికి వచ్చే కొలది సంవత్సరాలలో ప్రాధాన్యము యివ్వబడుతుంది.

తృతీయ ప్రణాళికలో చేర్చిన పరిశ్రమలు ఖనిజాల అభివృద్ధి కార్యక్రమాల క్రింద నిర్ణీత లక్ష్యాలను సాధించడంకోసం సుమారు రు.2993 కోట్లు ఖర్చుపెట్టడం జరుగుతుంది. ఈ పెట్టుబడిలో సుమారు రు. 1393 కోట్ల విలువగల విదేశీద్రవ్యం ఖర్చు ఇమిడి ఉంది.

తృతీయ ప్రణాళిక క్రింద పబ్లిక్ రంగములో ముఖ్యంగాఇనుము,ఉక్కు పారిశ్రామిక యంత్రాలు. భారీవిద్యుత్పరికరాలు, యంత్ర పరికరాలు, ఎరువులు. ప్రాతిపదిక రసాయనాలు, మధ్యమ ఉత్పత్తులు, అవసరమయిన మందులు, పెటోలియంను శుద్ధిచేయడము వీటికి సంబంధించిన పెద్ద పారిశ్రామిక పథకాలను అమలుజరపడం అవుతుంది. రక్షణ సంస్థలను అభివృద్ధి పరచడం ద్వారా మిశ్రమ ఉక్కులు, ట్రాక్టర్లు, ట్రక్కులు,విద్యుత్పరికరాల వంటి వాటి విషయంలో పౌర అవసరాలకు లభించగల సరఫరాలను దృష్టిలో పెట్టుకొని పారిశ్రామిక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

ఇక రాష్ట్ర ప్రభుత్వాలు పబ్లిక్ రంగంలో తలపెట్టిన ప్రధాన ప్రాజెక్టులు ఇవి: మైసూరు, ఇనుము, ఉక్కు కార్ఖానావిస్తరణ, ఆంధ్ర పేపరుమిల్స్ విస్తరణ. దుర్గాపూర్ బొగ్గుబట్టీసామర్థ్యమును రెట్టింపు చేయడం దుర్గాపూర్ నుంచి కలకత్తాకు గ్యాసు సరఫరాకు గొట్టాలు వేయడం, ఎరువుల అధికోత్పత్తికి ఎఫ్.ఏ.సి.టి. తృతీయ దళ విస్తరణ, తిరువాన్కూర్ కొచిన్ కెమికల్స్ అభివృద్ధి, కాస్టిక్ సోడా,ఫినాల్, పాలిక్‌అన్‌హైడ్రైడ్ ఇతర కర్బనిక రసాయనాల ఉత్పత్తికి దుర్గాపూర్ ఇండస్ట్రియల్‌లోర్డు కర్బనిక రసాయనాల ప్రాజెక్టు. పారిశ్రామికముగా వెనుకబడిఉన్న ప్రాంతాలలో పరిశ్రమలను అభివృద్ధి పరచగలందులకై పారిశ్రామికాభివృద్ధి ప్రాంతాలను నెలకొల్పేనిమిత్తం రాష్ట్ర పథకాలలో అవకాశం కల్పించబడింది.

తృతీయ ప్రణాళికా కాలములో స్థిరాస్తుల నిర్మాణానికి ప్రయివేటు రంగానికి సుమారు రు. 1250 కోట్ల వనరులు లభ్యం కాగలవని ప్రస్తుత అంచనాల వలన తెలుస్తున్నది.

ఇనుము, ఉక్కు ఇతర లోహాలు

అమ్మకానికి 1.5 మిలియన్ టన్నుల దుక్క ఇనుము, 10.2 మిలియన్ టన్నుల ఉక్కుముద్దల ఉత్పత్తి సామర్థ్యము. ద్వితీయ ప్రణాళికా కాలములో పూర్తిఅయినకొత్తఉక్కుకర్మాగారాలు ఉత్పత్తిని త్వరితముగాగరిష్ఠస్థాయికి పెంచడం, తృతీయ ప్రణాళిక తొలి సంవత్సరాలలో పబ్లిక్ రంగంలో సాధించవలసిన ముఖ్యకర్తవ్యం. భిలాయి, దుర్గాపూర్, రూర్కేలా ఉక్కు యంత్రాగారాల అభివృద్ధి, మైసూరు ఇనుము ఉక్కు కర్మాగారం అభివృద్ధి బొకారోవద్ద కొత్త ఉక్కు యంత్రాగారం స్థాపన ఇవి ప్రణాళికలోచేర్చిన మరికొన్ని కార్యక్రమాలు. వైవేలి లిగ్నయిటును వినియోగించి దుక్క ఇనుము తయారుచేయడానికి రూపొందించిన ప్రాజెక్టు కూడా ఒకటి ప్రణాళికలో ఉంది.

బొకారోలో నిర్మించే కొత్తఉక్కు కర్మాగారం 2 మిలియన్ టన్నుల ఉక్కుముద్దలు తయారు చేయడానికి అనువయినదిగా ఉంటుంది. అయితే ప్రథమదశలో 1 మిలియన్ టన్నుల ఉత్పత్తికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. తృతీయ ప్రణాళికలో పబ్లిక్ రంగానికి కేటాయించిన ఉక్కు అభివృద్ధి కార్యక్రమాలకు మొత్తం రూ. 525 కోట్లు పెట్టుబడి కావలసి ఉంటుందని అంచనా.

ఇక ఉక్కు ఉత్పత్తిలక్ష్యంలోప్రయివేటు రంగపు వాటా 3.2 మిలియన్ టన్నులు. ప్రయివేటురంగంలోతుక్కు ఇనుముతో ఉక్కును తయారు చేసే ఎలక్ట్రిక్ ఫర్నేసులు కూడా కొన్ని యేర్పాటు చేయబడతాయి. దీనితో ప్రయివేటు రంగంలో ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం మరికొంత పెరుగుతుంది. భారీరోలర్లకుబిరెట్లసరఫరా ఇందువల్ల పెరుగుతుంది.

సాలీనా 48 వేల టన్నులనుఉత్పత్తి చేసే ప్రత్యేక ఉక్కు కర్మాగారాన్ని దుర్గాపూర్ లో నెలకొల్పాలని సంకల్పించారు. రక్షణసంస్థలనుంచిసుమారు 50 వేల టన్నుల మిశ్రమ ఉక్కులు లభ్యం అవుతాయి. తృతీయ ప్రణాళిక అంతంనాటికి మొత్తం సుమారు 20 వేల టన్నులు అవసరము కాగా ఈ పరిశ్రమలో ఇందుకు మించుమేర సాధించవలసిన మిగతా అభివృద్ధి కార్యక్రమం ప్రయివేటు రంగానికి కేటాయించబడింది.

అల్యూమినియంకు ప్రయివేటు రంగంలో ఇదివరకే లైసెన్సులుఇచ్చిన ప్రాజెక్టులన్నీ పూర్తి అయినప్పుడు. 1965-66 కి నిర్ణయించిన 98500టన్నుల లక్ష్యము సిద్

కిర్లోస్కర్

(1888 లో స్థాపించబడినది.)



యంత్రపు చెరుకు గానుగలు

కిర్లోస్కర్ చెరుకు గానుగలు, అతిస్వల్ప ఖర్చుతో అత్యధికంగా రసమును తీయుటకు, తదితర గానుగల కంటె ఎక్కువ పాదుపైనవి, సమ్మకమైనవి, వేగమైనవి. రోలర్లు, గేర్లు, బేరింగులు మొదలైనట్టి ముఖ్యభాగము లన్నియు; సంవత్సరాల కొలది నిరాఘాటంగా పనిచేయునట్లు ఎన్నికైన ఉక్కు, పోత ఇనుము, పిరింగి లోహములతో తయారు చేయబడినవి.

ఇవి 5,10,15, గుఱ్ఱాల పవర్ సైజులలోను, పనువులచేత లాగబడునట్టి రకములు, 2,4,6, ఎడ్ల సైజులలోను నిర్మించబడినవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్ (సౌత్ సతారా జిల్లా)

బ్రాంచి ఆఫీసు:- కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
888/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం-ప్ర)

నోటిఫికేషన్

1961 ఆంధ్రప్రదేశ్ సార్వజనిక గ్రంథాలయముల నిబంధనలలోని 9 (4) నిబంధన ప్రకారము స్థానిక గ్రంథాలయాధికార సంస్థ కార్యదర్శి, జిల్లాలోని సార్వజనిక గ్రంథాలయముల వివరములు ఉంచవలసియున్నవి. కావున వరంగల్ స్థానిక గ్రంథాలయాధికార సంస్థ కార్యదర్శి ఇందు మూలముగా వరంగల్ జిల్లాలోని సర్వసార్వజనిక గ్రంథాలయముల కార్యదర్శులను ఈ క్రింది వివరములను 15 ఆగస్టులోగా, వరంగల్ స్థానిక గ్రంథాలయాధికార సంస్థ కార్యదర్శికి పంపవలసినదిగా కోరుచున్నారు.

1. గ్రంథాలయము పేరు.
2. పాలకవర్గము సభ్యుల పేర్లు.
3. పాలకవర్గ సభ్యుల చిరునామా.

వరంగల్
తి. 1-8-1961

(ఎ. ఆనందం)
కార్యదర్శి.
స్థానికగ్రంథాలయాధికార సంస్థ
వరంగల్.

RANGANATH PRESS & PUBLICATION,
Station Road, Hyderabad.

Know ye all concerned.

The partnership under the name & style of Ranganath press & publication has been dissolved with effect from 3-8-61. Srimathi V. R. Dhanam & Sri K. Kailasam have retired from the partnership and cannot act on behalf of the firm. The continuing partners are carrying-on the business of the firm under the name & style.

విద్యార్థులు గమనించండి!

"ఉత్తమమైన దానిని ఉపయోగించుటే వివేకము!"

మీ విదేశీ ప్రయాణము, తక్కువ ఖర్చు, ఎక్కువ సౌకర్యముతో ఇ. టి. పి. ఏర్పాటు చేయును.
మంచి సలహాను ఉచితముగా పొందండి.....ఫోన్: 2887

ఈస్టర్న్ ట్రావెల్ ప్రొమోటర్స్

4 & 5, గ్రీన్ గేట్స్, సెక్రెటేరియట్ రోడ్, హైద్రాబాద్.

11 వ సంయుక్త వారం!

భరణీ వారి: బాటసారి

నిర్మాత, దర్శకుడు: పి. రామకృష్ణ

తా: భానుమతి, నాగేశ్వరరావు, జానకి.

కమల్-హైద్రాబాద్. నేడు 2 ఆటలు: 6-00, 9-30.

పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్. తదుపరిమార్పు: కృష్ణ-నల్గొండ

—నవయుగ.

2 వ వారము

విశాల్ ప్రొడక్షన్స్

కనకదుర్గ పూజా మహిమ

తా: శాంతారావు, కృష్ణకుమారి, రాజనాల.

చిత్రా-సికింద్రాబాద్. సెలెక్టు-బాల్లారం.

ఆటలు: 6-00 మరియు 9-30.

—పూర్ణా విడుదల.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

బుధవారం ఆగస్టు 9

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 పి.యస్. లక్ష్మి: గోటువాద్యం, 7-45 సంగీత శిక్షణ, (విజయవాడ నుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసారసమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 కుమార్ పిస్సే: ఖయాల్, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు విశేష, 2-10 ఉ.వా, 2-20 హైదరాబాదు విశేష, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 తమిళ సాహిత్య కార్ సంస్కృతి ప్రసంగము (హిందీ) కె.ఎస్. కృష్ణమూర్తి, 7-30 శ్రోతలు కోరిన పాటలు, 8-00 ఋణం నాటిక, 8-30 ఆంగ్లంలో ప్రసంగము, 8-40 విరామ సంగీతం, 8-45 శాస్త్రీయ సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 తమసో మా జ్యోతిర్గమయ రవీంద్రుని బహుముఖ ప్రతిభను చిత్రించు రూపకము. 10-00 కుమార్ పిస్సే: ఖయాల్, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ: 11-40 హైదరాబాదు ఎవలె, 12-10 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 పి.ఎస్. లక్ష్మి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎవలె, 9-15 సంగీత నాటక గీతాలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభోదయం, 6-35 భక్తి రంజని (హైద్రాబాద్ నుండి రిలే), 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 హైద్రాబాదు ఎ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 లలిత సంగీతం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాదు నుండి రిలే). 1-30 ఎస్. ప్రభావతి, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-40 విరామ సంగీతం, 7-45 లలిత సంగీతం: ఎన్. రాధాబాయి, 8-00 నాటిక (హైద్రాబాద్ నుండి రిలే), 8-30 ఆకాశవాణి వాద్య బృందం, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు సమర్పణ: ఎన్. కృష్ణస్వామి, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: ఎన్. రాధాబాయి, 9-30 ఆంగ్లంలో 10-00 ఎన్. ప్రభావతి, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, ఆగస్టు 7

బంగారము	140-00
అశోక్ చీపులు	141-25
సవరన్	94-00
వెండి 100 తు.	282-50
చిల్లర	2-87

తృతీయ ప్రణాళికలో రవాణా

కమ్యూనికేషన్ల లక్ష్యాలు

1200 మైళ్ళ రైలు మార్గాలు, 25 వేల మైళ్ళ పక్కా రోడ్ల నిర్మాణోద్దేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

1965-66లో రవాణా చేయవలసిన సరుకు పరిమాణం 245 మిలియన్ల టన్నులకు పెరుగుతుందనే అంచనాపై తృతీయ ప్రణాళికలో రైల్వేల అభివృద్ధి కార్యక్రమం రూపొందించబడింది. తృతీయ ప్రణాళికలో మొత్తం సరుకు రవాణా పెరుగుదల 41 మిలియన్ల టన్నులు ఉంటుందన్న మాట. బొగ్గు, ఉక్కు, సిమెంటు ఉక్కులకు సంబంధించిన ముడిసరుకులు, ఎగుమతి చేసే ఇనుము ఖనిజం, రైల్వేల స్వంత సామగ్రులు- వీటి రవాణా పరిమాణం 79.5 మిలియన్ల టన్నులు పెరుగుతుంది. తక్కిన 11.5 మిలియన్ల టన్నులు- మామూలు సరుకు రవాణాలో రాగల పెరుగుదల.

తృతీయ ప్రణాళికా కాలంలో సుమారు 1200 మైళ్ళ కొత్త రైలు మార్గాల నిర్మాణానికి అవకాశం కల్పించబడింది. ద్వితీయ ప్రణాళిక కాలుూకు కొరదలా పథకాల క్రింద చేయవలసిన కొత్త రైలు మార్గాలు పూర్తి చేయబడతాయి. అవి:-గర్హ్వాల్ రోడ్డు, రాబర్ట్సుగంజ్, సంబల్పూర్, టిట్లాగడ్, విజ్లాగడ్, బిజ్లాగడ్, కిరిబురు ఇనికాక అదనముగా ఈ కొత్త రైలు మార్గాలు వేస్తారు:- ఝుండి- కాండలా. మాఖోపూర్- కాథువా, ఉదయపూర్- హిమ్మాత్ నగర్. ఢిల్లీపక్కన వెళ్ళేమార్గాలు: దివా- పన్వేల్, భార్వాడా, ఉదాన్‌కు పొడిగింపుతోసహా పథర్‌కండీ, ధర్మనగర్, ఘాజియాబాద్- తుగ్లకాబాద్, బైలడ్విల్లా, కొత్తవలస: హోల్డా రేవుకు కొత్తరైలుమార్గం. బొగ్గు పరిశ్రమ అభివృద్ధికిగాను వేయవలసిన 200 మైళ్ళ కొత్త రైలు మార్గాలను నిర్మించడానికి కూడా అవకాశం కల్పించబడింది.

వీటికితోడు రైల్వే కార్యక్రమాలలో మరికొన్ని మార్గాలను చేర్చే విషయం పరిశీలనలో ఉంది అవి: 1. మెంగుళూరు- హాస్సన్. 2. బెంగుళూరు-సేలం, 3. మనకుదురై-చిరుధునగర్, 4. ఒరిస్సాలోని సుకిండా రైతారీగని ప్రాంతాల నుండి ఖరగ్పూర్-కటకం ప్రధాన రైలుమార్గం వరకు లింకు రైలుమార్గం నిర్మాణం.

తృతీయ ప్రణాళికాకాలంలో అదనముగాసుమారు 25,000 మైళ్ళ పక్కా రోడ్లు వేయడం జరుగుతుందని అంచనా. తృతీయ ప్రణాళికా కాలములో జాతీయ రహదార్ల కార్యక్రమంక్రింద తృతీయ ప్రణాళికలో పూర్తిశాకుండా మిగిలిపోయిన కొన్ని ముఖ్యమైన రోడ్లను, వంతెనలను పూర్తిచేయడం జరుగుతుంది. ఇంతేకాక జాతీయ రహదార్లలో భాగంగా ఇటీవలవేసిన కొత్త రహదార్లలోని కొన్ని భాగాలను అభివృద్ధిపరచడం జరుగుతుంది. కలకత్తావద్ద వివేకానంద బ్రిడ్జిపక్కచారి చేయడం, కొన్ని రహదారులలో లోపించిన భాగాలను పూర్తిచేయడం జరుగుతుంది. ఉత్తర సలమరా నుంచి బ్రహ్మపుత్ర బ్రిడ్జి వరకు సుమారు 100 మైళ్ళ నిడివిగల జాతీయ రహదారిని నిర్మిస్తారు.

గ్రామ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి విషయమై ప్రత్యేకశ్రద్ధవహించబడుతోంది. స్థానికసంస్థలు, సమాజాభివృద్ధి కార్యక్రమాల క్రింద, గ్రామ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికోసం లభించే సొమ్ము మాత్రమే కాక అనేక రాష్ట్రాల పథకాలలో గ్రామీణ రోడ్ల అభివృద్ధి ని మిళితం ప్రత్యేకంగా సొమ్ము కేటాయింపు చేయడం జరిగింది. గ్రామ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి బాధ్యత వహించ వలసిన వివిధ సంస్థల మధ్య సమన్వయాన్ని సాధించడానికి కృషి జరుగుతోంది.

తృతీయ ప్రణాళికా కాలంలో రోడ్లపై వ్యాపార రవాణా విస్తరణ ముఖ్యంగా మోటారువాహనాల పరిశ్రమ ఉత్పత్తి సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. వ్యాపారరీత్యా వాడే మోటారు వాహనాల మొత్తంసంఖ్య 1960-61లో సుమారు 200,000నుంచి 1965-66 లో 365,000 లకు అంటే సుమారు 82 శాతం పెరుగుతుందని అంచనా. విదేశాలలో సరుకులు మోసే వాహనాల సంఖ్య సుమారు 160,000నుంచి 285,000కు పెరుగుతుంది. స్టేజ్ కారేజీలసంఖ్య సుమారు 50,000 నుంచి 80,000కు పెరుగుతుంది.

అంతర్దేశీయ జలమార్గ రవాణా

అంతర్దేశీయ జలమార్గ రవాణా సంఘం (1959) నివేదికలోచేసిన సిఫార్సులదృష్ట్యా తృతీయ ప్రణాళికలో అంతర్దేశీయ జలమార్గ రవాణా అభివృద్ధి కార్యక్రమం రూపొందించబడింది. ఈ అభివృద్ధి కార్యక్రమం క్రింద అయ్యే ఖర్చు రూ. 7.5 కోట్లు అని అంచనా. ఇందులో రు. 6 కోట్లు కేంద్రరంగంలోను తక్కిన రు. 1.5 కోట్లు రాష్ట్ర పథకాలక్రింద వెచ్చించబడుతుంది. కేంద్రరంగంలో అంతర్దేశీయ జలమార్గ రవాణా అభివృద్ధి కార్యక్రమంక్రింద ఈ క్రింది పనులు నిర్వహించబడతాయి:-ద్వితీయప్రణాళిక కొరదలా కార్యక్రమాలను పూర్తి చేయడం, గంగ బ్రహ్మపుత్ర బోర్డు సుందర్‌బన్స్‌లో ప్రయోగాత్మకంగా ఒక టోయింగ్ ప్రాజెక్టును అమలు జరుపుతుంది. సుందర్ బన్స్, బ్రహ్మపుత్రకు డ్రెడ్జర్లు, లాంచీలకొనుగోలు, అంతర్దేశీయ జలమార్గ రవాణాకు సంబంధించిన విషయాలపై సలహా ఇచ్చే నిమిత్తం కేంద్రసంస్థను ఏర్పాటు చేయడం.

నౌకా వ్యాపారం: రేవులు

మూడవ ప్రణాళికలో నౌకావ్యాపారం నిమిత్తం రూ 55 కోట్లు కేటాయింపబడింది. దీనికితోడు, నౌకా వ్యాపారాభివృద్ధి నిధినుంచి రూ. 4 కోట్లు ఖర్చు చేయచ్చును. నౌకావ్యాపారకంపెనీలు తమ స్వంత వనరుల నుండి రు.7 కోట్లు సమకూర్చవచ్చు. మొత్తం సొమ్ములో సగానికి కొద్దిగా పైచిలుకు ప్రయివేటురంగంలో వెచ్చించబడుతుంది. తక్కిన సొమ్ము పబ్లిక్ రంగంలో రెండు షార్పోరేషన్ల కార్యక్రమాల మీద ఖర్చుపెట్టడం అవుతుంది. తృతీయ ప్రణాళికాకాలంలో మొత్తం 875,000 పరిమాణంగల 57 నౌకలు సేకరించడం జరగవచ్చును.

తృతీయ ప్రణాళిక అంతం నాటికి పెద్దరేవుల సామర్థ్యం 49 మిలియన్ల టన్నులకు పెరుగుతుందని అంచనా. కలకత్తా రేవు సంరక్షణ కోసం ప్రణాళికలో రెండు ముఖ్యమైన పథకాలు చేర్చబడ్డాయి. అవి:-హాల్దియావద్ద అనుబంధపు రేవునునిర్మించడం:ఫరాక్కావద్ద గంగానదిపై బారేజీని నిర్మించడం: కలకత్తాకు 56 మైళ్ళదిగువన నిర్మించబడే హాల్దియా రేవులో బొగ్గు,ఇనుము ఖనిజం ఆహార ధాన్యాల వంటి భారీ సరుకును ఎక్కించడానికి దించడానికి సౌకర్యాలు అమర్చబడతాయి. కలకత్తా రేవుఅభివృద్ధి కార్యక్రమంక్రింద బాలారీ కాల్వను అభివృద్ధిపరచటానికి ఒక పథకం, యింకా కొన్ని పథకాలు నిర్వహించబడతాయి. ఇకబొంబాయి రేవు అభివృద్ధి కార్యక్రమం క్రింద ప్రధాన రేవుకాల్వలోపూడికతీయడం, ప్రిన్సెస్, విక్టోరియా డాక్సును ఆధునికీకరించడం బాలార్డు పయర్‌ను విస్తరించడం మొదలైన పనులు నిర్వహించబడతాయి.

మద్రాసు రేవు వద్ద ఖనిజాలకు బొగ్గుకు అదనపు యార్డులు ఇనుము ఖనిజాన్ని ఓడలలోకి ఎక్కించడానికి, దించడానికి యంత్ర సామగ్రి సమకూర్చబడతాయి.

విశాఖపట్నం రేవువద్ద అదనపు నాల్గు బెర్తుల పథకం పూర్తిచేయడానికి కార్యక్రమంలో అవకాశం కల్పించబడింది. కాండ్లావద్ద రెండు అదనపు బెర్తులను పూర్తి చేయడానికి, ఇంకా ఇతర పథకాలకు అవకాశం కల్పించబడింది.

ట్యూటికొరిన్, మెంగుళూరు ఈ రెండు చిన్న రేవులను అన్నికాలాలలో పనికివచ్చే రేవులుగా మార్చడానికి రెండు పథకాలు కార్యక్రమంలో చేర్చబడ్డాయి.

— —

వరంగల్ పురపాలక సంఘం

మార్కెట్ కమిటీకైయింకా సభ్యుల్ని ఎన్నిక చేయలేదట

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, ఆగస్టు 7

గతఎన్నికల అనంతరం వరంగల్లు పురపాలక సంఘసర్వసభ్యస మావేశం గత శుక్రవారం సాయంత్రం హన్మకొండ టౌన్ హాలులోపురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి. ఉమారెడ్డిగారి అధ్యక్షతలో జరిగినది. ఈ సమావేశానికి అందరుసభ్యులు హాజరయినారు ఈ సమావేశంలో చర్చనీయాంశం ఏమంటే కౌన్సిల్ అధ్యక్షునకు అధికారాన్ని దత్తంచేయటం- కాని అధికారం దత్తంచేయకుండానే నిర్ణయం లేకుండా వాయిదా వేయబడింది.

ప్రశ్నోత్తరాల అనంతరం అధికారదత్తత విషయంపై మాట్లాడుతూ మాజీపురపాలక సంఘాధ్యక్షులు శ్రీ అరెల్లిబుచ్చయ్యగారు అధికారదత్తతకొండరపడి అధ్యక్షులకు ఇవ్వటం కూడదన్నారు. ఆంధ్రప్రదేశ్ జిల్లా పురపాలక సంఘాలచట్టం యొక్క మంచిచెడులు క్షుణ్ణంగా విచారించి అధికారాన్ని అధ్యక్షునికి దత్తం చేయాలాలేదా అనే విషయమును పరిశీలించుటకు ఒక సబ్‌కమిటీని నియమించాలని కూడా అన్నారు.

శ్రీ యుతులు. కె. రాజేన్‌బాబు, మన్ మోహన్ సింగ్ కె. సుదర్శన్ మరియు యం. యాదగిరి గారలు కూడా ఉపన్యసించారు.

వరంగల్లు మునిసిపల్ కౌన్సిలులో రెండు గ్రూపులు ఉన్నకారణంగా అధ్యక్షునిగ్రూప్‌కు మెజారిటీ లేనందువలన సమావేశం కాల నిర్ణయం లేకుండా వాయిదా వేయబడింది.

అధ్యక్షుని ఎన్నికజరిగిసుమారు నెలావదిహేనురోజులైనా స్టాండింగ్ కమిటీల ఎన్నికలు జరుగలేదు. మార్కెటు కమిటీకి పురపాలక సంఘ పక్షంనుండి ఎన్నుకోబడే సభ్యుల్ని కూడా ఎన్నుకోలేకపోయిందంటే కౌన్సిలో ఉన్న ఒకవర్గానికి అధికసంఖ్యాక బలంలేదని తెల్పబడుతూంది.

వరంగల్ వాటర్‌వర్క్సు మజ్దూర్ సభ కార్యనిర్వాహక వర్గం

వరంగల్లు వాటర్‌వర్క్సుమజ్దూర్ సభ సర్వసభ్యసమావేశంగతరోజుజరిగి ఈక్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

అధ్యక్షులు శ్రీ కోటేశ్వరరావు
ఉపాధ్యక్షులు: శ్రీ మహ్మద్ యూసుఫ్ ప్రః కార్యదర్శి శ్రీ పి. కోర్నెల్, సంః కార్యదర్శి సి పౌచ్, కనకయ్య ప్రచార కార్యదర్శి శ్రీ ఆగయ్యగారలు ఇంకా ఎనిమిదిమంది కార్యవర్గసభ్యులు ఎన్నుకోబడినారు. ఒక మెమోరాండం తమకోర్కెలపై పురపాలక సంఘానికి ఇవ్వనున్నట్లు తెల్పబడుతూంది.

తృతీయ ప్రణాళికా రచన

మూడు ప్రధానదశల్లో కొనసాగినవైనం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

తృతీయప్రణాళికారచనకు 1958వ సంవత్సరం చివరి భాగంలో నాందీ ప్రస్తావన జరిగి మూడుప్రధానదశల్లో కార్యక్రమం సాగింది. మొదటిదశలో కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ విషయవివరణ బృందాలు ప్రణాళికకు సంబంధించిన వివిధఅంశాలు విపులముగా పరిశీలించాయి. తత్ఫలితంగా 1961 జూలై మాసం మొదట్లో తృతీయ ప్రణాళిక ముసాయిదా తయారయింది. 1960 ఆగస్టులోపార్లమెంటు ఈ మసోదాని ఆమోదించారు.

ఆ తర్వాత యీ ముసాయిదాదేశ మంతటా చర్చించారు. వివిధరాష్ట్రాలు తమతమ ప్రణాళికలు తయారించడానికి యీ ముసోదా ఆధారపడింది. ఆయా ప్రణాళికలన్నీ 1960 సెప్టెంబరు నవంబరు మధ్యకాలంలో వివిధ ముఖ్యమంత్రులతో చర్చించడం అయింది.

1961 జనవరిలో జాతీయ అభివృద్ధి మండలి తృతీయ ప్రణాళిక ఒక్కసైజు గురించి సిఫార్సులు చేశారు. ప్రణాళికకోసం యిరువులు సాధ్యమయినంత ఎక్కువగాపోగుచేసేందుకు ఒకపొదుపు వ్యవహారాల సంఘాన్నికూడా ప్రణాళికామండలి నియమించారు చివరికి 1961 మే 31, జూన్ 1 తేదీలలో తృతీయప్రణాళిక ముసాయిదాను జాతీయ అభివృద్ధి మండలి చర్చించి స్థూలముగా తమ ఆమోదాన్ని తెలియజేశారు.

1960 నవంబర్‌లో అయిదు పార్లమెంటు సంఘాలు తృతీయ ప్రణాళిక లక్ష్యాలు, ప్రాధాన్యాలుచర్చించాయి పార్లమెంటుకు చెందిన వివిధరాజకీయ పక్షాలు ప్రణాళికగురించి అడపాదడపా వెలువరించిన అభిప్రాయాలు పార్లమెంటుసభ్యుల సంఘం విచారిస్తూ వచ్చింది. ఈ సమావేశాలకి ప్రధాన మంత్రి అధ్యక్షతవహించారు. ఇవేనేగాక ప్రణాళిక రచన సాగుతున్న వివిధ దశలలో పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘంకూడా ప్రణాళికను సమీక్షిస్తూ వచ్చింది. ఈ ఇష్టాగోష్ఠి సంఘం ప్లానింగ్ కమిషన్‌తో సంబంధం కలిగి వుంటుంది.

ఈ ప్రణాళికా రచన జరిగినంత కాలమున్నూ దేశంలో వున్న పెద్దలు, పండితులు, వృత్తిసంఘాలు. పారిశ్రామిక వాణిజ్య సంస్థలు, స్వతంత్రులయిన నిపుణులు అనేకవిధాల దీని రచనకు ఔదార్యంతో తమ అమూల్యానుభవాన్ని, కాలాన్ని యిచ్చి తోడ్పడ్డారు. ఇక ప్రణాళికా సంఘానికి దానితో సంబంధమున్న శాస్త్రజ్ఞుల సలహాసంఘం, ఆర్థిక వేత్తల సలహా సంఘం, భూ సంస్కరణలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం,గృహనిర్మాణ విషయాలు చూసే సలహా సంఘాలు ఎప్పటికప్పుడు సలహాయిస్తూ సిఫార్సులుచేస్తూ తోడ్పడినవి. ఇంతేగాక కార్యక్రమ సమీక్షాసంస్థ పరిశోధన, కార్యక్రమాల సంఘం, ప్రణాళికా కార్యకలాపాలసంఘం. కేంద్రగణాంక సంస్థ, భారతీయ గణాంక సంస్థ ఇతర పరిశోధనా సంస్థలు కూడా సహకరించినవి.

జాతీయ ప్రణాళికా రచనలోనూ రాష్ట్రప్రణాళికల తయారింపులోనూ కూడా జిల్లా, బ్లాకు, గ్రామస్థాయిలలో, ముఖ్యముగా వ్యవసాయం, సహకారం, విద్య, గ్రామీణ పరిశ్రమల విషయంలో, పథకాలు తయారు చేయడం ఒక అంతర్భాగంగా వుండిపోయింది.

ఏలనంటే పంచాయతీరాజ్యలక్ష్యం జయప్రదం కావడానికి యీ స్థానిక పథకాలు జీవగర్ర వంటివి. పంచాయతీ రాజ్యంద్వారా ఆయా స్థానిక ప్రజలు తమ అభివృద్ధి విషయంలో నేమి, శీఘ్ర పురోభివృద్ధికి సాధన సంపదలు సమకూర్చు కొనడంల విషయంలోనేమి అధికారాన్ని కలిగి వుంటారు.

(2 వ పేజీ తరువాయి)

కేటాయించబడింది. తక్కిన 17 మిలియను టన్నులు ప్రయివేటు రంగానికి కేటాయించారు.

ద్వితీయ ప్రణాళికలోని వైవేలీ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యక్రమాలను తృతీయ ప్రణాళికలో సాంతము పూర్తిచేయడము జరుగుతుంది. కావ విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని 150 మేగావాట్లు పెంచడము, అభివృద్ధి పరచిన కావ విద్యుత్కేంద్రాలికి ఎక్కువగా ఇంధనము సరఫరా చేయడానికి వీలుగా లిగ్నైట్ ఉత్పత్తిని ద్వితీయ ప్రణాళికలో 3.5 మిలియన్ల టన్నుల నుంచి 4.8 మిలియన్ల టన్నులకు పెంచడము జరుగుతుంది

ఖనిజ తైలాల అభివృద్ధి కార్యక్రమానికి కూడ తృతీయ ప్రణాళికలో ప్రాధాన్యము యివ్వబడింది.

— —

కోరుకొండలో సైనిక పాఠశాల

స్థాపనకు రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

హైద్రాబాదు, ఆగస్టు 7

విశాఖపట్నం సమీపంలోని కోరుకొండలో సైనిక పాఠశాలను నెలకొల్పడానికి రాష్ట్ర మంత్రివర్గం నిశ్చయించింది.

ఈ రోజుజరిగిన మంత్రివర్గ సమావేశంలో యీ నిర్ణయం తీసుకోబడింది. వచ్చేసంవత్సరం జనవరిమాసం నుంచి యీ పాఠశాలలు విజయనగరం మహారాజ్‌కుమార్ (విరాళముగా యిచ్చిన)భవనంలో ప్రారంభించబడుతుంది.

విజయనగరం మహారాజకుమార్ సర్. విజయా దీనినిమిత్తం 31 లక్షలు ఖరీదుచేసే ఒక పెద్దసౌధాన్ని 40 యకరాలభూమిని విరాళంగాయిచ్చారు ఈ సంస్థలో వున్నసీట్లలో 50 శాతము. రాష్ట్రమునకు చెందిన విద్యార్థులకు కేటాయించ బడతాయి. పాఠశాల నిర్వహణకు అయ్యేఖర్చులలో కొంతభాగాన్ని ప్రభుత్వం భరిస్తుంది

పరిపాలనా నిర్వహణసంస్కరణల సంఘం చేసిన సిఫార్సులదృష్ట్యా ప్రస్తుతం అధికారంలోవున్న సమన్వయ సంఘాన్ని (కోఆర్డినేషన్ కమిటీ) రి ఉపసంఘాలుగా విభజించుటకు మంత్రివర్గం నిర్ణయం తీసుకొన్నది.

ఆంధ్రప్రాంతంలో అమలులోవున్న నర్సులుమంత్రసానుల (మిడ్‌వైఫ్‌లు) చట్టాన్ని తెలంగాణా ప్రాంతానికి వర్తింపచేయుటకు మంత్రివర్గం నిశ్చయించింది. నర్సులు, మంత్రసాను (మిడ్‌వైఫ్) లకులైసెన్సులు, శిక్షణ రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన వ్యవహారాలను యీ చట్టం చూస్తుంది

— —

కార్మిక సంక్షేమ కేంద్రాలు,

హైద్రాబాద్ సెయింట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ సంయుక్తంగా చేసిన కృషిఫలితంగా ఘటకేసర్ లోని బూర్గ్ కాండ్ ఫ్యాక్టరీలో నిబ్బందికి ప్రాథమికచికిత్సలో తర్ఫీదుఇచ్చుటకై శిక్షణ తరగతులు ప్రారంభమైనాయి. ఈ తరగతులను కార్మికసంక్షేమశాఖ కేంద్ర సూపరింటెండెంటు శ్రీ ఎ యాదగిరి ప్రారంభించారు. వీటిలో ముందు 15 మందికి శిక్షణఇవ్వబడింది.

హైదాబాద్ పిలుపు

మీ బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ: 10-0 నుండి 1-0 గం: మరియు సా: 4-0 నుండి 7-30గం:) 11 తేది ఉ: 7-30 నుండి 12-20, సా: 4-0 నుండి 6-0 గం:

శాలిమహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

పై సమయములు గమనించి హాజరవగలరు.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

10 వ సంయుక్త వారం!

బి. ఆర్. ఫిల్మ్స్:

కానూన్

అశోక్‌కుమార్, నందా మరియు రాజేంద్రకుమార్.

జమ్‌ఖుడ్

(ఎయిర్‌కండిషన్డు) హైద్రాబాద్.

నేడు 8 ఆటలు:
8-30, 6-30మరియు 9-30.

అజంతా

సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-30 9-30.

మూవీస్ (ప్ర)లిమిటెడ్ విడుదల.

పూర్వపు ఒడంబడిక ప్రకారము

రేపటినుండి సాగర్‌లో విరమించబడి

రాహత్ మహల్- ముషీరాబాద్ లో

ప్రదర్శించబడును

శాంతికళా వారి "శాంత"

8 వ సంయుక్త వారం

సాగర్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

ఆటలు:- 6-00, 9-30.

రాజరాజేశ్వరి- వరంగల్. అశోక్ - నిజామాబాద్.

—ఈస్టిండియా విడుదల.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	,, 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఆగస్టు 7

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	58-00 62-50
గుజ్జులు ,,	62 00 64-00
నెం 19 నెంబర్లు	58-00 62-50
దొడ్డు బియ్యం	56-00 58-00
గర్కులు	55-00 57-00
నావకరాలు	62-00 64-00
బంగారుతీగెలు	65-00 67-00
గొట్టెబియ్యం	52-00 53-50
24 నెంబర్లు	66-00 68-50
ఎస్.కె.కె. బియ్యం	65-00 67-50
కొత్త సాంబర్లు	66-00 75-00
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	60-00 62-00
పచ్చజొన్నలు	82-00 84-00
చట్టిజొన్నలు	86-00 87-50
తెల్లజొన్నలు	88-50 46-00
వసువు	118-00 120-00
కందులు పెద్దవి	48-00 46-00
కందులు చిన్నవి	36-00 38-75
మినుములు	55-00 60-00
కరకలు	44 00 48 00
పెసలు	42-00 54-00
పులవలు	85-00 85-50
బెల్లం	28-00 89-00
మిరపకాయలు	80-00 150-00
చింతపండు	70-00 94-00
పుల్లిగడ్డ	24-00 80-00
ఎల్లిగడ్డ	65-00 85-00
తెల్ల నువ్వులు	145-00 170-00
ఆముదాలు	65-00 66-00
ధనియాలు	80 00 85-00
కుసుమలు	49-00 53-00
యిలాతిపల్కు పెద్దది	116-00 121-00
యిలాతికాయ నం॥18	81-00 88-00
బన్సి గోధుమలు	55.00 59-00
శర్బతి గోధుమలు	47-00 54-50
పత్తిగింజలు	80-00 87-00
కందిపప్పు పెద్దది	59-00 61-00
కందిపప్పు చిన్నది	53-00 55-00
సెనగపప్పు	48-00 54-50
మినుపపప్పు	70-00 74-50
పెసరపప్పు	72-00 77-00
పల్కునూనె 10 కిలో	22-00
కల్నిపిండి	23-75 24-00
అనుములు	41-00 45-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువాగ్రాయించినాము. గిట్టినసరకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఆగస్టు 7	
ప్రారంభం	34-54
ముగింపు	34-56

రచయితలకు సూచన

పుస్తకములను తప్పులులేకుండ దిద్ది, సరసమైన ధరకు చక్కగా అచ్చువేసి, వాయిదా ప్రకారము ఇచ్చెదము. ఈ సదవకాశమువలన లాభము పొందండి.

మేనేజరు

గోలకొండ పత్రిక,

హైదర్‌గూడా రోడ్, హైద్రాబాద్.

రేపు 3-15 నుండి విడుదల

ఎన్. టి. రామారావు మరియు బి. సరోజాదేవి.

శ్రావ్యమైన సంగీతముతో మిమ్ముల స్వర్గలోకములో విహరించు చున్నట్లు తన్మయుల చేయుదురు. అసమాన సంగీతమయ చిత్రము.

విజయావారి:

జగదేకవీరుని కథ

కా॥ ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, ఋష్యేంద్రమణి, కన్నాంబ, ముక్కామల, సి. ఎస్. ఆర్, రాజనాల.

దర్శకత్వం: కె. వి. రెడ్డి — సంగీతం: పెండ్యాల.

సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-0 మరియు 9-30.

మరియు రామా-వరంగల్. మోహన్-నిజామాబాద్

—విజయ విడుదల.

తృతీయ ప్రణాళిక

(మొదటి పేజి తరువాయి)

ఆదాయము, ఆర్థికశక్తి పంపకం

విపరీతమైన ఆర్థిక శక్తి ఏదో ఒక కొద్దిమందివద్ద కేంద్రీకృతమై ఉంటే, అలా జరుగకుండా చూస్తూ ఉత్పత్తి రీత్యా ఉన్నత ప్రమాణాలు అందుకోగల పారిశ్రామిక వ్యవస్థను ఏర్పరచ గలిగేటట్టు ప్రణాళిక తయారు చేయబడింది.

ప్రైవేటు, ప్రభుత్వరంగాలు రెంటి లోనుకూడా వివిధవిధానాలు అవలంబించాలి. భారీయెత్తున శిక్షణ, అవకాశాలకి అవకాశం, ఎక్కువ ఆదాయం వున్నవారి రాబడి సరియైన స్థాయికి వచ్చేటటువంటి పన్నులు వేయడం-యిటువంటివి అవలంబించాలి. పన్నుల విచారణా సంఘంవారు సూచించిన రీతిగా ఇప్పుడున్నసగటు కుటుంబ ఆదాయం వచ్చే రెండుమూడు ప్రణాళికల కాలంలో సుమారు 80 శాతం పెంచగలిగితే చాలు. ఈ సందర్భంలో గ్రామీణ, గ్రామీణేతర ఆదాయాల మధ్య వున్నటువంటి ఎడమును తగ్గించడము ప్రధానం. పారిశ్రామిక ఆర్థిక అభివృద్ధి జరుగుచున్నప్పుడు యీ భేదం హెచ్చడం కద్దు. ఈభేదం తగ్గించడానికి వ్యవసాయోత్పత్తి పెంచడం. సాంఘిక సేవల అభివృద్ధి పరిశ్రమల వ్యాప్తిద్వారా గ్రామ సీమల్లో ఆర్థిక వ్యవస్థ మార్పడం, నైతికి పట్టములోని వాడకందారుకి లాభసాటిగావుండేవ్యావసాయికధరలవిధానం నిర్ణయించడం యీ ప్రణాళిక వుద్దేశమైయింది.

సరియైన సాంఘిక విధానాలు అవలంబిస్తూ పెట్టుబడుల విషయంలోనూ చట్టా వ్యాపార విషయంలోనూ క్రమీకరణ పద్ధతులు విధిస్తూ పన్నుల పద్ధతి మెరుగుపరచడం ద్వారా యీ రీతి ఆదాయాలమీద పూర్తిగా పన్ను పడేట్లు చూసి పన్నుల ఎగవేత కాధ్యమైనంతగా తగ్గించవచ్చు. అత్యవసర వస్తువుల ధరలు అదుపులో వుండాలి. విద్య, ఆరోగ్యం, వసతి మొదలైనవి మధ్యతరగతి తక్కువ రాబడి వర్గాల వారికి లభ్యం కావాలి. ఇదిగాక బొత్తిగా జీవిక లేనటువంటి వారికి, పూర్తిగా బ్రతుకుదెరువు ఏర్పడని వారికి సంపూర్ణమైన ఉపాధి కల్పన జరగాలి.

ఆర్థిక సాంఘిక సమన్వయము

సోషలిస్టు పంథాలో వుండే సామాజిక వ్యవస్థ యేర్పడడానికి అనేక రంగాలలో సమగ్రమయిన అభివృద్ధి జరిగితేనే సాధ్యపడుతుంది. ప్రణాళికాబద్ధమయిన అభివృద్ధి పథములో సోషలిస్టువ్యవస్థకు అనువయిన పునాది నిర్మాణం జరుగుతూనే వుంది. కాని పరిపాలనా విషయంలోను, ఆర్థిక జీవితం విషయంలోను యిప్పటికన్న దీటుగా నిక్కచ్చిగా విలువలుకట్టి ఫలితాలు నిర్ణయించాలి. అవలంబించిన విధానాలు యిప్పటికన్న దీటుతో అమలు జరపాలి. అన్నిటికన్న ముఖ్యమయిన మానసిక, నైతిక, ఆధ్యాత్మిక విలువలకి ప్రాధాన్యం ఉండాలి.

దీర్ఘకాలికాభివృద్ధి

వచ్చే మూడు ప్రణాళికా కాలాలలోనూ దేశములో ఆర్థికాభివృద్ధి అవకాశాలు సంపూర్ణముగా ఉపయోగపడడం అత్యవసరం. అందువల్లనే మూడవప్రణాళికలోనూ ఆ తరువాతి ప్రణాళికలలోను కూడా వ్యవసాయి పారిశ్రామిక రంగాలమధ్య వుండవలసిన పరస్పర సంబంధాలకి ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి జాతీయ మాండలిక అభ్యుదయానికి దేశములోను, విదేశాలనించీ సాధన సంపత్తి సమీకరించడానికి ప్రాధాన్యం యివ్వడము జరిగింది. స్థానికంగా లభ్యమయ్యే అంగబలము, అర్థబలము ఉపయోగిస్తే వ్యావసాయికంగా దేశం పురోగమిస్తుంది. వ్యావసాయకాభివృద్ధికి ఇదే కీలకం.

ప్రణాళికాబద్ధమైన ఏ కార్యక్రమంలోగానీ జనసంఖ్యను ఒక పరిమితిలో వుంచడం అన్నది అతిముఖ్యం. ఈరీత్యా కుటుంబ నియంత్రణ ప్రణాళికలో ప్రధానాంగం. బోధన సాధన సామగ్రి ఏర్పాటు సలవా సంపత్తి ద్వారా పట్టణాల్లోనూ, పల్లెపట్టుల్లోనూ కూడా యీ కార్యక్రమం సాగుతోంది.

దేశంలో తగు స్థాయిలో పెట్టుబడికి కావలసినసొమ్ము, ఎగుమతుల వృద్ధికై కృషి విదేశ సహాయం సాధ్యమైనంత త్వరలో విదేశ సహాయంమీద ఆధారపడకుండా వుండగలిగే స్థితి రావడం ప్రణాళికా బద్ధమైన అభివృద్ధికి అతిముఖ్యం.

1961-76 మధ్య స్థితి

1960-61 ధరలు ఆధారంగా లెక్కకడితే రెండో ప్రణాళిక చివరి కాలంలో జాతీయ ఆదాయం రు. 14,500 కోట్లు, తృతీయ ప్రణాళికాంతానికి యిది సుమారు రు. 19,000కోట్లు పెరగాలి. నాలుగో ప్రణాళిక చివరికి జాతీయాదాయం రు. 25,000 కోట్లు కాగా, ఆయిదో ప్రణాళిక ఆఖరయ్యేసరికి రమారమి రు. 33,000 కోట్లనుంచి రు 34,000 కోట్లు కాగలదని అంచనా. జనాభా సాలీనా సుమారు 2 శాతం పెరుగుతుందనుకుంటే 1960-61 చివరికి తలసరి ఆదాయం రు. 330 కాగా, 1966, 1971, 1976 సంవత్సరాలకి యిది సుమారు రు. 385, రు. 450, రు. 580 అవుతుంది. అంటే తృతీయ ప్రణాళికకు రు. 10,500 కోట్లు పెట్టుబడి కాగా చతుర్థ పంచమ ప్రణాళికల పెట్టుబడి రు. 17,000 కోట్లు, రు. 25,000కోట్లు ఉంటుందన్నమాట. అయితే ప్రణాళిక ఆఖరయ్యే సరికి విదేశాలనుంచి మామూలుగా వచ్చే పెట్టుబడులు మినహా ఎక్కువ సహాయం ఆక్కరలేకుండా దేశం నిలబడగలుగుతుంది.

దీర్ఘకాలికంగా తయారయ్యే ఏ ప్రణాళికాకూడా కేవలం జాతీయావసరాల రీత్యా మాత్రమేకాక వివిధ మండలాల్లోవున్న సహజసంపత్తి ఎలా అభివృద్ధి చెయ్యాలోకూడా విచారించాలి. ప్రణాళికాసంఘం దేశంలోని పరిశోధనాసంస్థలు ఈవిషయంలో అప్పుడే కృషి ప్రారంభించాయి. అయితవ ప్రణాళిక ఆఖరయ్యేసరికి ఒక సమగ్రమైన పథకాన్ని తయారుచేయడానికి వచ్చే మూడు సంవత్సరాల్లోనూ గట్టి ప్రయత్నం జరుగుతుంది.

మూడవ ప్రణాళికల పట్ల

కృషి

ప్రథమ ప్రణాళిక ఆరంభమయ్యే సరికి దేశంలో మొత్తం పెట్టుబడి సాలుకి రు. 500కోట్లుకాగా, ద్వితీయ ప్రణాళిక చివరిభాగంలో రు. 1600 కోట్లు పెరిగింది. గత దశాబ్దిలో పబ్లిక్ రంగములో పెట్టుబడులు సాలుకి రు. 200 కోట్లనుంచి రు. 800 కోట్ల వరకు పెరిగింది. ప్రస్తుతం అమలులోవున్న ధరలరీత్యా మొదటి, రెండవ ప్రణాళికల కాలంలో పబ్లిక్ రంగంలో పెట్టుబడి రు. 10,110 కోట్లు, రు. 5210 కోట్లు కాగా ప్రయివేటు రంగంలో పెట్టుబడి రు. 4,900కోట్లు అయ్యింది. మొదటి ప్రణాళికా కాలంలో వ్యవసాయ ఉత్పత్తి యెక్కువ అవడంవల్ల మొదట్లో అనుకున్న 12 శాతం కాకుండా జాతీయాదాయం 18శాతం వరకు పెరిగింది. రెండో ప్రణాళికాకాలంలో జాతీయాదాయం అనుకున్న 25శాతం లక్ష్యంకాక 20శాతం అయింది. వ్యవసాయ ఉత్పత్తి 40శాతమూ, ఆహార ధాన్యాల ఉత్పత్తి 46 శాతము పెరిగాయి. సువ్యవస్థితమైన పరిశ్రమల్లో మొత్తం ఉత్పత్తి రెట్టింపుగా పెరిగింది.

శ్రీ కోటయ్యకు శ్రీ లక్ష్మణ్ జవాబు:

ముందుగా ప్రతులు పంచిపెట్టించినందుకు ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్య ఆక్షేపణ

ప్రివిలేజ్ తీర్మానం తెస్తానన్నగా 'సరేచూద్దాం' అని స్పీకర్ రిమార్కు: మళ్లీజవాబుకు అనుమతించాల్సిందిగా శ్రీ కోటయ్య అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 7

శ్రీప్రగడకోటయ్య తనపై కావించిన ఆరోపణలకు లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ నేడు జవాబునిచ్చిన సందర్భముగా ఆజవాబును ముద్రించి శ్రీ లక్ష్మణ్ అసెంబ్లీలో చదివే ముందుగా పత్రికలవారికి, సభ్యులకు పంచిపెట్టడము సభాహక్కులకు భంగకరమని పేర్కొంటూ నేడు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య ఒక ప్రివిలేజు తీర్మానము తెచ్చారు. దానిపై స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు "సరేచూద్దాం" అని అన్నారు.

మంత్రి తన జవాబును సభలో కన్న ముందుగానే విడుదల చేసినందున ఆయన సభలో ప్రకటన చేసే హక్కును కోల్పోయారనీ మంత్రి ప్రకటన రికార్డులో ఉండరాదనీ శ్రీ సుందరయ్య అన్నారు.

అంతకు మునుపు స్పీకర్ శ్రీకాళేశ్వరరావు మంత్రి జవాబు తనవద్ద జరిగిన ఆరోపణలకు మాత్రమే పరిమితమై ఉంటుంది. కాబట్టి దానిపై చర్చకు తాను అనుమతించనని ప్రకటించారు. ముందు తాను మంత్రి ప్రకటనను పరిశీలించి అందులో ఏయే భాగాలు సభలో చదువవచ్చునో నిర్ణయిస్తానని కూడా అన్నారు. అప్పుడు శ్రీ సుందరయ్య ఆప్రకటన ముద్రిత ప్రతులు యీ వరకే పంచిపెట్టబడ్డాయి. కనుక అది ప్రకటన కాదనీ యీ వరకే అది బహిరంగమై పోయిందనీ తెలిపారు. అయితే అలా పంచడము అక్రమమేనని ప్రకటనను ఇక చదివినట్లుగానే పరిగణిస్తానని స్పీకర్ అన్నారు.

దానిపై శ్రీ సుందరయ్య తాను మంత్రిపై సభాహక్కుల భంగానికే ప్రివిలేజ తీర్మానం తెస్తున్నానని స్పీకరుకు తెలిపారు.

మంత్రిపై ఆరోపణలుచేసిన కాంగ్రెసు సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య మంత్రి జవాబు ప్రకటనలో తనపై ఆరోపణలుగూడా ఉన్నందున తాను మళ్లీ జవాబివ్వడానికి అనుమతి నివ్వాలని స్పీకరును అభ్యర్థించారు. తన ఛేంబరులోకి వచ్చి ఆ అభ్యర్థనను తెలియజేసుకోవలసిందిగా స్పీకర్ శ్రీ కోటయ్యను ఆదేశించారు.

లఘుపరిశ్రమలమంత్రి శ్రీకొండా లక్ష్మణ్ తన ప్రకటనలో తానుతిరుగు ఆరోపణలు ఏమీచేయలేదనీ తనపై కావింపబడిన ఆరోపణలకుగల అంతరార్థాన్ని వివరించాననీ సభలో తెలిపారు.

స్పీకర్ శ్రీ లక్ష్మణ్ తన జవాబు ప్రతుల్ని ముందుగా పంచడము పొరబాటేనన్నారు. దానిపై శ్రీలక్ష్మణ్ తాను పద్ధతి విరుద్ధముగా ప్రవర్తించాలని అలా చేయలేదనీ ప్రతికల వారికి సభ్యులకు జవాబును పరిశీలించే సౌకర్యం నిమిత్తము అలా చేశాననీ తెలిపారు.

నేడు అసెంబ్లీ గ్యాలరీలన్నీ క్రిక్కిరిసిపోయాయి. శ్రీ లక్ష్మణ్ జవాబు 60 ముద్రిత పేజీలుంది. మంత్రి ప్రకటన వినడానికి ఆతురతతో వచ్చిన ప్రేక్షకుల నిమిత్తం మంత్రి తన ప్రకటన సభలో చదివితేనే బాగుంటుందని ఒక కమ్యూనిస్టు సభ్యుడు సూచించారు.

మంత్రిజవాబు అంశాలు

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ తనపై జులై 27న శ్రీ ప్రగడ కోటయ్య కావించిన ఆరోపణలకు నేడు అందజేసిన జవాబు ప్రకటనలో యీ దిగువ ప్రధానాంశాలున్నాయి:

రాష్ట్రానికి యివ్వబడిన ఆర్ట్ సిల్కు నూలు పంపిణీ వ్యవహారమంతా చెక్స్ టైల్ కమిషనర్, హాండ్లూమ్స్ డైరెక్టర్ల చేతిలో ఉంటుంది. ఈ పంపిణీకి ప్రభుత్వానికి ఏమీ సంబంధంలేదు. 1960లో ఏప్రిల్-సెప్టెంబర్ గడువుకు చెక్స్‌టైల్ కమిషనర్ విడుదల చేసిన మొత్తం 254 లక్షల పౌండ్ల ఆర్టు సిల్కు నూలు ఆంధ్ర చేనేత సహకార సంఘానికి కేటాయించబడింది. అందుండి తమ అవసరాలకు నూలు తీసుకోవలసిందిగా హైద్రాబాద్ చేనేత పారిశ్రామిక సహకార కేంద్ర సంఘానికి తెలుపబడింది. ఇక 1960 అక్టోబర్ నుండి 1961 జూన్ వరకు విడుదలైన నూలులో 425లక్షల పౌండ్లనూలు ఆంధ్ర ప్రాంతాని కివ్వబడగా 99675 పౌండ్లు మాత్రమే తెలంగాణా ప్రాంతానికి లభింపజేయబడ్డాయి. ఈ విధంగానే రంగులు, రసాయనాల విషయములోకూడా ఆంధ్ర, తెలంగాణా సంఘాల మధ్య యేమివిచక్షణ చూపబడలేదు. ఆంధ్ర సంఘానికి రంగులు, రసాయనాలు సరిగా కేటాయించబడలేదని శ్రీ కోటయ్య ఆరోపించారు. కాని నిజానికి కేటాయించిన వాటిని వాడుకోజాలక ఆసంఘం వారు 1960 మేలో రు. 98815విలువగల రంగులు రసాయనాలను తిరిగి యిచ్చివేశారు.

హైదరాబాద్ అపెక్స్ చేనేత కార్మిక కేంద్ర సహకార సంఘం పని చేస్తున్న విధానంపై రిజర్వు బ్యాంకు లేఖను త్రొక్కివెయడం ఏమీ జరుగలేదు. ఆలేఖ సహకార శాఖచే పరిశీలింపబడిన పిమ్మట అనుగుణమయిన చర్యలు తీసుకోబడ్డాయి.

తనపై ఆరోపణలు చేయడానికి శ్రీకోటయ్య ఉద్దేశాలు బహుశా యివి అయివుంటాయని శ్రీ లక్ష్మణ్ 8 పాయింట్లు పేర్కొన్నారు: (1) ఇలాఆరోపణలు చేసే ఉభయపార్శ్వ సంఘాల లీనీకరణ వెనుక బడుతుంది. (2) చీమకుర్తి, చీరాల ల్లోనే నేతకాలనిలుమంజూరు కావాలన్న అభ్యర్థనకు ఆమోదము లభించలేదు. (3) ఆలిండియా హాండ్లూం బోర్డుకు రాష్ట్రపతినిధిగా శ్రీ బసవరాజుకు బదులు తనను సిఫారసు చేయాలని కోరినకోరిక నెరవేరలేదు. (4) ఆంధ్ర సంఘానికి చెందిన నల్గురు డైరెక్టర్లనుండి ఆసంఘంలో 50లక్షల నష్టము వచ్చినట్లు పేర్కొన విచారణ జరిపించాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందాయి. (5) ఆంధ్ర సొసైటీలోపాల్ని గురించి రాష్ట్ర వారిశ్రామిక ట్రిబ్యునల్ యిచ్చిన ఇటీవలి తీర్పును కిప్పిపుచ్చాలన్న భావన. (6) ఆంధ్ర సంఘ వ్యవహారములో ప్రభుత్వము జుణ్ణంగా విచారణ జరిపించడానికి పూనుకున్నది.

ధన దుర్వినియోగం చేసినందుకు తెలంగాణా సంఘం మాజీ కార్యదర్శి శ్రీ వి.జి గూడా, వరంగల్ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ జి. రాజలింగం మరికొందరిపై తాను కేసులు పెట్టాననికాని వారు క్షమాపణ చెప్పుకున్నందున కేసులు ఉపసంహరించుకున్నానని శ్రీ కోటయ్య చచ్చిన పాముసే బాదుతున్నారనీ శ్రీ లక్ష్మణ్ తన ప్రకటన తెలిపారు: తన బావమరది శ్రీరాఘవులుకు ఉద్యోగం ఇవ్వడం విషయంలో తాను స్వయంగా వ్యతిరేకనేనేనికాని డైరెక్టర్లబోర్డు అనియామకం జరిపిందనీ మరో ఆరోపణకు ఆయన జవాబిచ్చారు. ఇక సిటింగ్ ఫీజులు తీసుకున్నట్లు గల ఆరోపణకు జవాబిస్తూ శ్రీలక్ష్మణ్ తాను 1960 జనవరి11న మంత్రి నయ్యాననీ తాను అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చాననీ 1961 ఫిబ్రవరి 19 వరకు అధ్యక్షుడు ఎన్నుకోబడనందున తానే అధ్యక్షుడుగా వ్యవహరించి రెండే బోర్డు మీటింగులకు హాజరయ్యాననీ తన కే మీ సిటింగ్ ఫీజు ఇవ్వబడలేదనీ చెప్పారు. పారిశ్రామిక సహకార సంఘాల ఫెడరేషన్‌కు తాను చేసిన సేవకై డైరెక్టర్ల బోర్డువారు రు.500 నెలసరి ప్రతిఫలం ఇస్తామంటే తాను వ్యతిరేకించాననీ జనరల్ బాడీ వారు ఆ మొత్తాన్ని రు. 250 గా మార్చారనీ 1955 అక్టోబరు 1 నుండి ఆ ప్రతిఫలం తీసుకుంటూ వచ్చాననీ 1957 ఏప్రిల్ 16న తాను డిప్యూటీ స్పీకరుగా ఎన్నికైనతరువాతకూడా తీసుకున్నప్పటికీ 1957 అక్టోబరు 1 న స్వయంగా ఆ ప్రతిఫలాన్ని వదులుకున్నాననీ శ్రీలక్ష్మణ్ వివరించారు. నేత సహకార నూలు మిల్లు డైరెక్టర్ల బోర్డుకుగల తన అధ్యక్ష పదవి కాలం ఆగస్టు 16 తో ముగుస్తుందనీ ఆ పదవినుండి తనను విడిపించాల్సిందిగా జులై 25 ననే ముఖ్య మంత్రికి లేఖ వ్రాసుకున్నాననీ శ్రీ లక్ష్మణ్ తెలియజేశారు.

ఇండియా - చైనా సరిహద్దులు:

"మధ్య వర్తిత్వం ప్రమేయం లేదు"

అనాదిసిద్ధమైనదానికి సంప్రదింపులు కూడా అనవసరమని చైనాకు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ఇండియా, చైనాలమధ్య ఏర్పడిన సరిహద్దు తగాదాను పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం తగుపద్ధతికాదని భారతప్రభుత్వం భావిస్తున్నదని నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా జవాబిస్తూ తెలియజేశారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ మధ్యవర్తిత్వానికై సూచనచేసి ఉన్నారు. దానిపై ప్రభుత్వాభిప్రాయాన్ని శ్రీ భక్తదర్శన్ ప్రశ్నించారు.

మరో సభ్యుడు శ్రీ పాచ్. సి. మాథుర్ ప్రశ్నకు జవాబుగా నేడు చైనా ఇండియాల మధ్యగల సంప్రదాయక సరిహద్దు విషయము ఏమాత్రము సంప్రదింపుల ద్వారా తేల్చవలసిన కాదనీ అది అనాదిగా తేల్చబడి ఉన్న అంశమేననీ చైనాకు భారత ప్రభుత్వము స్పష్టపరచినట్లు ఇరుదేశాల మధ్య నడిచిన పత్రాలను లోకసభలో ప్రవేశపెట్టారు.

మరో సభ్యుని ప్రశ్నకు ప్రధాని జవాబిస్తూ కాంగోలో సమితి నిధి నిమిత్తం భారతదేశం 91.89 లక్షలు ఇచ్చిందన్నిప్రకటించారు.

నాగాలాండ్ ఏర్పాటైనప్పటినుండి నాగుల దౌర్జన్య సంఘటనలు తగ్గిపోయాయనీ యీ తగ్గుదల 88 శాతం వరకు ఉందనీ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీహజరిశా తెప్పారు.

క్యూబా: దుష్ప్రచారం

నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ విదేశాంగ శాఖ ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ ఒక ఆకాశరామన్న సంస్థ వాషింగ్టనులో యిటీవలగా క్యూబా విషయమై ఇండియా విధానాన్ని వ్యతిరేకించే సర్క్యులర్లు పంచిపెట్టినట్లు తెలిపారు. రాయబార కార్యాలయము వారు అందులోని అంశాలను ఖండిస్తూ ఋజుప్రకటన చేశారట. జరిగిన దుష్ప్రచారం వల్ల అమెరికన్ అభిప్రాయాల్లో పెద్దమార్పేమీ వచ్చినట్లనుకోనని ప్రధానిచెప్రూఅనుబంధ ప్రశ్నకు జవాబిచ్చారు.

చిన్నకార్ల ఉత్పత్తి పథకం

ప్రభుత్వ రంగంలో 6500కు అమ్మదగిన చిన్నకారు (ఉత్పత్తి ఖర్చు 5 వేలు) ఉత్పత్తి పథకంపై నిర్ణయం నాల్గయిదు వారాల్లో ప్రకటింపబడుతుందని పరిశ్రమల మంత్రి శ్రీ పా తెలిపారు. దీనికై ఫ్రాంచి సంస్థ ఒక్కదానితోనే చర్చలు జరుగుతున్నాయన్నారు.

సిలోన్ భారతీయులు

సింహళ భారతీయుల సమస్య పరిష్కారానికి ప్రయత్నం సింహళ ప్రభుత్వం నుండి రావాలిగాని ఇండియానుండి కాదని ప్రధాని మరో ప్రశ్నకు జవాబిచ్చారు. ఎన్ని సార్లు సంప్రదించినా సింహళ ప్రభుత్వం పరిష్కారానికి రాలేదన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలు

పాకిస్తాన్‌కు అమెరికా ఏ ఉద్దేశంతో ఆయుధాలిస్తున్నదో అమెరికా ప్రతినిధి తెలిపినంత మాత్రాన ఇండియాకు పాకిస్తాన్‌వల్ల ఏర్పడే ప్రమాదము తగ్గలేదనీ అమెరికా ఉద్దేశం ఏదైనప్పటికీ ఆఉద్దేశానుగుణంగా పాకిస్తాన్ నడవాలని ఎక్కడాలేదనీ ఉద్దేశం ఒకరిదైతే సహాయాన్ని వినియోగించడంలో నిర్ణయించుకొనేది మరొకరనీ (అంటే పాకిస్తాన్) ప్రధాని నెహ్రూ నేడు 15 మంది అడిగిన ప్రశ్నలకు జవాబుగా వివరించారు. అంతకు మునుపు పార్లమెంటరీ కార్యదర్శి సాదతలీఖాన్ కూడా యీవిషయంపై వివరించారు.

ఇటీవలగా భారత దేశంలోకి పాకిస్తానీయుల ప్రవేశం ఎక్కువగా లేదని ప్రధాని నెహ్రూ తెలియజేసినపిమ్మట స్పీకర్ నేడు తత్సంబంధమైన ఒక విరామ తీర్మానాన్ని నిరాకరించారు.

శ్రీ రాజేశ్వర దయాళ్ సమస్య

శ్రీ రాజేశ్వర దయాళ్‌ను కాంగో నుండి పంపివేయడానికి సమితిపై ఒత్తిడితేబడినమాటలో రహస్యమేమీ లేదుగాని తాను ఎవరా ఒత్తిడి తెచ్చినదీ బహిరంగంగా చెప్పదలచలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో ఒకసభ్యుని ప్రస్తావనకు జవాబుగా చెప్పారు.

మూడునెలల క్రితం జరిగిన సిల్చార్ కాల్పులపై యీ వాయిదా విరామతీర్మానావసరం లేదనీ పైగా అస్సాం చీఫ్ జస్టిస్ విచారణ జరుపనున్నారనీ ప్రధానితెలిపిన అనంతరం స్పీకర్ అందుకయి తేబడిన మరో విరామ తీర్మానాన్ని కూడా నేడు తోసివేశారు.

మరోప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబిస్తూ పాకిస్తాన్‌లో మార్షల్ లా ఉన్నందున ఎట్టి న్యాయ విచారణలూ లేకుండానే కొన్ని భారతీయ సంస్థల్ని పాకిస్తాన్ ప్రభుత్వం నష్ట పరిహారము యివ్వకుండానే స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. చిత్తరంజన్ కాటన్ మిల్స్‌ను ఆయన ఉదాహరించారు.

రవీంద్రి ఉత్సవాల రాష్ట్రి కమిటీ బహుమతుల ప్రధాన సభ

హైదరాబాదు, ఆగస్టు 7

రవీంద్రి శత జయంత్యుత్సవాల రాష్ట్రి సంఘము నిర్వహించిన అఖిల భారత కుడ్య చిత్రాల పోటీలో బహుమతులు పొందిన చిత్రకారులకు అజంతా పెవిలియన్‌లో ఏర్పాటయిన సభలో నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య బహుమతులను అందజేశారు.

రాష్ట్రి కమిటీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు (ఎం. పి) స్వాగతము చెప్పారు. పోటీ నిర్వహణ సంఘము కన్వీనర్ శ్రీ జగదీశ్ మిత్తల్ నివేదిక సమర్పించారు. పోటీకి వచ్చిన 40 చిత్రాలను అజంతా పెవిలియన్‌లో ప్రదర్శించారు. ఆప్రదర్శనానికి కూడా శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం జరిపారు రవీంద్రి శతజయంత్యుత్సవాల కార్యక్రమాల నిర్వహణలో కమిటీకి తానే అధ్యక్షుడైనప్పటికీ పని భారమంతా నిర్వహిస్తూ వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న శ్రీ రామానుజరావును ముఖ్యమంత్రి అభినందించారు. విశ్వవిద్యాలయాల విద్యార్థుల నాటక ప్రదర్శనలు కమిటీ తరపున నిర్వహింపబడ నున్నట్లు శ్రీ రామానుజరావు తెలిపారు. ముందుముందు కొన్ని కార్యక్రమాలకైనా ప్రఖ్యాత లలితా కళోపాసకుడైన మైసూరు మహారాజా శ్రీ జయచామరాజ ఒడయర్‌ను ఆహ్వానించడం సబబుకాగలదని యీ సందర్భంలో ముఖ్యమంత్రి సూచించారు.

శ్రీ పి. టి. రెడ్డి, శ్రీ భగవాన్ కపూర్, శ్రీమతి కమలామిత్తల్ లు స్వయంగా బహుమతులందుకున్నారు. శ్రీ వినోద్ షా, ఖోడీదాస్ పార్మర్, సుఖేన్ గంగోలీలు రానందున బహుమతులు వారికి పంపబడుతాయి.

టాగూర్ జీవిత చరిత్ర రచనలో తెలుగునందు బహుమతిపొందిన శ్రీమతి కోడూరి లీలావతి ఆమె కుమారుడు శ్రీ కోడూరి శ్రీరామ్మూర్తి, ఉర్దూలో బహుమతి పొందిన వాసన్‌లకు కూడా బహుమతు లందజేశారు.

ఆగస్టు 7 రవీంద్రుని వర్ధంతి దినం కాబట్టి యీ దినాన యీ సమావేశం జరుగడంకూడా ఒక సంస్మరణ కాగలదని శ్రీ రామానుజారావు ప్రస్తావించారు. (మా. వి)

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత "గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మిసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హాంగర్సు - నవల (తెలుగు అనువాదము) డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00

మేనేజరు,

గోలకొండ పత్రిక

బషీ